Vol. I
No. 2

Thuesday
20th March, 1962,
29th Phalgun, 1883 S. E.

# ANDHRA PRADESH
# LEGISLATIVE ASSEMBLY DEBATES
## OFFICIAL REPORT

### PART II — Proceedings other than Questions and Answers.

CONTENTS

| | | | PAGES |
|---|---|---|---|
| Election of Speaker. | .. | .. | 2 |
| Business of the House. | .. | .. | 4 |

Note:— * at the commencement of the speech denotes confirmation not received in ti
from the Member.

GOVERNMENT (TELUGU) PRESS, AMEERPET, HYDERABAD.

# THE
# ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY
# DEBATES

*(Part II - Proceedings other than Questions and Answers)*

OFFICIAL REPORT

---

*Second day of the First Session of the Andhra Pradesh Legislative Assembly.*

---

## ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

*Tuesday, the 20th March,* 1962.

The House met at Half Past Eight of the Clock.

*(Mr. Temporary Speaker in the Chair.)*

(NO QUESTIONS—PART I NOT PUBLISHED.)

### ELECTION OF SPEAKER

*MR. TEMPORARY SPEAKER: Under Rule 7 of Andhra Pradesh Legislative Assembly Rules, I have to first read out the names of Members who have been duly nominated for the Speakership together with those of their proposers and seconders. They are:—

| | | |
|---|---|---|
| 1. Sri B. V. Subba Reddy .. | Proposer | – Sri R. Nadamuni Reddy |
| | Seconder | – Sri B. Murlidhar Reddy |
| 2. „ B. V. Subba Reddy .. | Proposer | – Sri P. V. Narasimha Rao |
| | Seconder | – Sri M. R. Appa Rao |
| 3. „ B. V. Subba Reddy .. | Proposer | – Sri N. Chenchurama Naidu |
| | Seconder | – Sri A. Ramaswamy |
| 4. „ B. V. Subba Reddy .. | Proposer | – Sri N. Ramachandra Reddy |
| | Seconder | – Sri A. Venkataramaiah |

As only one Member, namely, Sri B. V. Subba Reddy has been nominated, under Rule 7 of the Andhra Pradesh Legislative Assembly Rules, I declare him duly elected as Speaker.

I am grateful to and sincerely thank all the hon.Members of the Assembly for giving me their whole-hearted co-operation in conduct ing the business of the House. May the Almighty give you direction and guidance in your future deliberations. It only remains for me to offer my hearty congratulations to Sri B. V. Subba Reddy on his election as the Speaker.

I have no doubt that by reason of his character, legal acumen and sense of justice, he will prove a worthy Speaker maintaining the honour of the House and safeguarding the privileges and immunities of the hon. Members.

I now request Sri B. V. Subba Reddy to occupy the Chair. I request the hon Leader of the House Sri N. Sanjiva Reddy and the Leaders of the other parties to conduct Sri B. V. Subba Reddy to the Chair.

Such of the Members of the House who have not taken the oath may kindly take their oath after the Speaker occupies the Chair.

*(Sri B. V. Subba Reddy was then conducted to the Chair by the Chief Minister, Sri N. Sanjiva Reddy and the Leader of the Opposition Sri P. Sundarayya).*

*(Mr. Speaker in the Chair)*

*Mr. Speaker* ; Hon. Members of the House : let me express to you my grateful thanks for having unanimously elected me as the Speaker of this House.

* ముఖ్యమంత్రి (శ్రీ యన్. సంజీవరెడ్డి):- అధ్యక్షమహాశయా, మీరు ఆ కుర్చీ పైన కూర్చొనకముందే యీ ఉపన్యాసాలు జరిగియుంటే మాకు embarrassing గా లేకుండా ఉండేది. ఏమైనా మీరు ఆ కుర్చీలో ఉన్నప్పుడు మిమ్ముల్ని గురించి చెప్పటం మాకుకొంచెం యిబ్బందిగా ఉన్నా చెప్పక తప్పదు. మిమ్ములను గురించి మాకు తెలిసిన విషయాలు గౌ. సభ్యులందరికీ తెలియచేయుట అవసరం. గడచిన 30 ఏండ్లుగా రాజకీయాలలో పాల్గొని మీరు చేసిన సేవ ఆంధ్ర ప్రజానీకానికి తెలుసు. న్యాయవాదులలో అగ్రగణ్యులనిపించుకొని ఆ జిల్లాలో రాజకీయాలలో కూడ ప్రముఖ స్థానము అలంకరించిన మీరు, ఆంధ్ర ప్రజానీకానికి తెలుసు. కాంగ్రెసు సేవకుడుగా కాంగ్రెసు ఆదేశాలను పాటించి అనేక పర్యాయాలు నాలుగయిదేండ్లు జైలు శిక్షననుభవించి, వృత్తికి నష్టం కల్గించుకొని కూడ దేశ సేవచేసిన విషయం గుర్తున్నది. రాయలసీమలో ఉన్న న్యాయవాదులలో అతిచురుకైన వారనే ప్రఖ్యాతికూడ గడించుకొన్నారు. జిల్లాబోర్డు అధ్యక్షులుగా రెండుసార్లు ఎన్నుకోబడి మీయొక్క పరిపాలనా శక్తిసామర్థ్యాలను ఋజువు చేశారు. ఇన్ని రంగాలలో అనుభవం ఉన్న మీకు ఇంత ఉన్నత గౌరవస్థానం లభ్యం కావడం మాకెంతో సంతోషంగా ఉన్నది.

మీరు ఈ శాసనసభలోని 300 మంది గౌ. సభ్యుల గౌరవాన్ని, అందరి హక్కులను కాపాడుతారని ఆశిస్తున్నాను. మీరు యీనాటినుంచి కాంగ్రెసు వారుగా కాంగ్రెసు వారికే ఏదో చేయాలనే అభిప్రాయము మేము వదులు కొంటున్నాము. ఈ సభలోని 300 మంది సభ్యుల ప్రతినిధిగా అధ్యక్షస్థానానికి ఏకగ్రీవంగా ఎన్నికైన మీరు అందరియొక్క న్యాయమైన హక్కులు కాపాడు తారని, ప్రభుత్వ యిబ్బందులుకూడ గుర్తిస్తారని ఆశిస్తున్నాను. ప్రభుత్వ పరిపాలనలో ఉన్న ఇబ్బందులు, ఇక్కడ చట్టములు చేస్తున్నప్పుడుగాని, వాటి అమలులోగాని, ప్రతిపక్ష సభ్యులు వేసే ప్రశ్నలకు సమాధానములు చెప్పటంలో

మేము ప్రత్యేక యిబ్బందులకు గురికావలసి వస్తుంది. సరైన సమాధానాలు వెంటనే మాకు అందకపోవచ్చు. అందువల్ల ఇబ్బందులుంటాయి. మేముచెప్పే సమాధానాలు ప్రతిపక్ష సభ్యులకు తృప్తికరంగా ఉండకపోవచ్చు. ప్రత్యేకంగా ప్రభుత్వపక్షానఉండే యిబ్బందులు గుర్తించి, వాటిని దృష్టిలోకి తీసుకొని సభ్యులందరకూ న్యాయమైన అవకాశాలు కల్పించి మీరు యీ ఐదేండ్ల కాలములో సమర్థవంతంగా సభా కార్యక్రమాలు నడుపుతారని ఆశిస్తున్నాను. మీకు ముందు ఉండిన కాశేశ్వరరావుగారు, యింకా భారతదేశంలో విఠల్ భాయి పటేల్ గారు మొదలుకొని పెద్దలందరూ ఏర్పాటుచేసిన న్యాయ సూత్రాల పద్ధతిలో మీరు నడుచుకొంటారని, మన ఆంధ్రప్రదేశ్ శాసనసభకే కాదు, అఖిల భారతదేశంలో ఉన్న సభాధ్యక్షులందరిలోకి సుబ్బారెడ్డి గారు చాలచక్కగా నిర్వహించారని, న్యాయంగా ప్రవర్తించారని పేరుప్రతిష్ఠలు ఆంధ్రప్రదేశ్ కి తెచ్చిపెడతారని ఆశిస్తూ, దేవుడుమీకు ఆశక్తిని, బలాన్ని యివ్వాలని ప్రార్థిస్తున్నాను. మీరు న్యాయవిచక్షణతో ఈ కార్యక్రమాలు నిర్వహించి అందరి తృప్తిని చూరగొంటారని ఆశిస్తూ మీకు అభినందనలు అందజేస్తున్నాను.

* *శ్రీ పి. సుందరయ్య (గన్నవరం)*:—అధ్యక్షా, మీరు ఆంధ్ర ప్రదేశ్ శాసన సభాధ్యక్షులుగా ఎన్నుకోబడినందుకు మా కమ్యూనిస్టుపార్టీ, కమ్యూనిస్టు అండ్ ఇండిపెండెంట్ డెమాక్రటిక్ లెజిస్లేచర్ ఫ్రంట్ తరపున మీకు అభివందనాలు తెలియజేస్తున్నాను. ఈ శాసనసభ—ఆంధ్ర ప్రదేశ్ అంతటికి సర్వాధికారాలు కలిగినటువంటి సభ అని నేను ప్రత్యేకంగా చెప్పవలసిన అవసరం లేదు. ఈ సభ—మంత్రివర్గం, ప్రభుత్వం చేసిన నిర్ణయాలను తనిఖీచేసి విమర్శించే హక్కులు, సర్వాధికారాలు కలిగిన శాసన సభ అని మన మందరమే కాకుండా, ప్రజలందరూ గుర్తించునట్లుగా మన వ్యవహారాలు సాగించవలసి ఉంటుంది. మీరు అధ్యక్ష పీఠము అలంకరించగానే-మన సభా నాయకులు, కాంగ్రెస్ పక్ష నాయకులు, ముఖ్యమంత్రిగారు "ఇక మీరు సభాపతిగా ఎన్నుకోబడినందున కాంగ్రెస్ వ్యక్తిగా మాతో ఉండవలసిన అవసరంలేదు; మా యొక్క అవసరాలు గుర్తించవలసిన అవసరం లేదు; మిమ్మల్ని వదలుకొంటున్నాము"-అని చెప్పినందుకు సంతోషము. శాసన సభాధ్యక్షులు ఏ పార్టీ ప్రమేయంలేకుండా నిష్పక్ష పాతంగా కార్యక్రమం నిర్వహించటం అన్నది ఒక సాంప్రదాయం. మీరు ఆ విధంగా నిష్పక్ష పాతంగా కార్యక్రమాలు జరుపుతారని ఆశిస్తున్నాము. ఆ నమ్మకము మాకు ఉన్నది. ప్రభుత్వ పక్షం అధికారంలో ఉన్నది కాబట్టి, ప్రభుత్వ పక్షంకన్నా, ప్రతిపక్షమునకు ఎక్కువ సౌకర్యాలు కలుగజేసినప్పుడే, మీరు నిష్పక్ష పాతంగా వ్యవహరించినట్లు అవుతుంది. ఒకే దామాషా ప్రకారం ప్రభుత్వ పక్షాన్ని, ప్రతి పక్షాన్ని చూడటం సభా సాంప్రదాయం కాదు. మీరు చేసే నిర్ణయాలు, మీ రవలంబించే వైఖరి ప్రతి పక్షంవైపు మొగ్గుగా ఉన్నప్పుడే అది నిజమైన పార్లమెంటరీ సాంప్రదాయంగా ఉంటుంది. "ప్రభుత్వ వ్యవహారాలు నడిపేటప్పుడు మాకు కొన్ని చిక్కులు ఉంటాయి; వాటిని దృష్టిలో పెట్టుకొని మీరు చేయాలి" అని సభా నాయకులు—ముఖ్యమంత్రిగారు చెప్పారు. మన అనుభవంబట్టిచూస్తే—ఢిల్లీలో పార్లమెంట్ లో ప్రతి పక్షానికి ఇస్తున్న సదుపాయాలుకూడ ఇక్కడ ఇవ్వటం

లేదన్నది స్పష్టంగా బోధపడుతున్నది. ప్రతి పక్షానికి పార్లమెంట్‌లో ఇచ్చిన సౌకర్యాలు, సదుపాయములైనా ఇక్కడ ఇచ్చి, ఆ సాంప్రదాయాలు ఇక్కడ కూడ అమలు జరిగేటట్లు మీరు చూస్తారని ఆశిస్తున్నాము. అక్కడకన్నా కూడ ఎక్కువ సౌకర్యాలు, సదుపాయాలు ప్రతిపక్షానికి కలుగజేయవలసిన బాధ్యత మీపైన ఉన్నదని చెబుతున్నాను.

ప్రభుత్వ వ్యవహారాలన్నీ శాసనసభ వ్యవహారాలన్నీ మనరాష్ట్రంలో నూటికి 90 మంది మాట్లాడుతున్న తెలుగు భాషలో జరపవలెను అనేది మా ఆకాంక్ష. అది మనం ఇంతవరకు అమలు జరపలేక పోతున్నాం. కొంతవరకు శాసన సభ వ్యవహారాలు ( చర్చలు మొదలైనవి ) తెలుగు భాషలో జరుగుతున్నప్పటికీ, ప్రభుత్వ వ్యవహారాలు ఇంకా తెలుగు భాషలో జరపటంలేదు. తెలుగు భాషలోనే ప్రభుత్వ పరిపాలనా వ్యవహారం జరగాలనే అఫిషియల్ లాంగ్వేజ్ చట్టం ఇంకా చేయబడలేదు. ఆ చట్టం రాకపోయినా, పర్మిసివ్ క్లాజులక్రింద మనం తెలుగులోనే శాసనసభా వ్యవహారాలు జరుపుకొంటున్నాము. తెలుగు రానటువంటి ఇతర మిత్రులు తమ మాతృభాషలో మాట్లాడటానికి హక్కు, అధికారము ఉన్నది. ప్రజలకు తెలిసిన భాషలోనే ప్రభుత్వ వ్యవహారాలు, శాసన సభ వ్యవహారాలు జరిగినట్లయితే ప్రజలు ప్రభుత్వ వ్యవహారాలలో మరింత శ్రద్ధ చూపించేదానికి అవకాశం కలుగుతుంది. మీ హయాములో మొదటి బిల్లుగా—తెలుగును అఫీషియల్ లాంగ్వేజ్ చేసే బిల్లు తీసుకువచ్చి, మన వ్యవహారాలు తెలుగులో జరిగేటట్లు చూస్తారని ఆశిస్తున్నాను. రూల్సుకు వ్యతిరేకంగా కాకుండాను, కేవలం రూల్సుబట్టే కాకుండాను కాశేశ్వరరావుగారు సభా కార్యక్రమాలను నిర్వహించి ఒక కొత్త సాంప్రదాయాన్ని సృష్టించారని, అది అన్ని పార్టీలు అంగీకరించటం జరిగిందని శ్రీ అయ్యపురెడ్డిగారు చెప్పారు. అదేవిధంగా మీరుకూడ పార్లమెంటరీ సంప్రదాయాలను మరింత ముందుకు తీసుకు పోయేదాని కొరకు కృషి చేస్తారని ఆశిస్తూ, మీరు సభా పతిగా ఎన్నుకోబడినందుకు మీకు మా ఫ్రంట్ తరఫున ధన్యవాదాలు అర్పిస్తూ ముగిస్తున్నాను.

* శ్రీ జి. లచ్చన్న ( సోంపేట ):—అధ్యక్షా, ఆంధ్ర శాసనసభ చరిత్ర ప్రారంభించిన తదుపరి నాలుగవ శాసన సభాధ్యక్షులుగా, ఆంధ్ర ప్రదేశ్ చరిత్ర ప్రారంభించిన తదుపరి రెండవ శాసన సభాధ్యక్షులుగా మీరు ఏకగ్రీవంగా ఎన్నుకోబడినందుకు స్వతంత్రపార్టీ పక్షంగా మా హృదయపూర్వక ధన్యవాదాలు అర్పిస్తున్నాను. శాసన సభ యొక్క అధ్యక్ష స్థానం గౌరవాన్ని ప్రతిష్టను మరింత పెంపొందింపజేసి ఎంతో ఆదర్శ ప్రాయంగా శాసన సభాధ్యక్ష పదవిని నిర్వహించారనే పేరును మీరు గడించి, మిమ్ములను మొత్తము భారతదేశమే గుర్తించునట్లుగా మన శాసన సభా కార్యక్రమములను నిర్వహించ గలరని మేము సంపూర్ణముగా విశ్వసిస్తున్నాము. శాసన సభాధ్యక్షుల బాధ్యత గురించి మేము మీకు ఎరుకపర్చటం హాస్యాస్పదంగా ఉంటుంది. శాసన సభ యొక్క వ్యక్తిత్వాన్ని, ప్రతిష్టను, గౌరవాన్ని ఏవిధంగా పెంపొందింప జేయాలి అనే విషయంలో మీరు గత శాసన సభలో స్వతంత్ర శాసన సభ్యులుగా ఉండి చూసిన అనుభవాలు ఉన్నవి. "నా హక్కులు కాపాడబడుతున్నవి; నేను ఏ పార్టీకి చెందిన సభ్యుడిని అయినా, నా శాసన సభా సభ్యత్వము యొక్క గౌరవము

ప్రతిష్ట కాపాడుతున్నవి; నాకు ఏ పార్టీతో నిమిత్తం లేకపోయినా నా సభ్యత్వము ఎడల గుర్తింపు, మర్యాద ఉన్నది" అని ప్రతి శాసన సభ్యుడు ఆత్మ విశ్వాసము, తృప్తి పొందేటట్లుగా మీరు యీ సభా వ్యవహారాలను నిర్వహించ గలరు అనుటలో మాకెట్టి సందేహములేదు. ఈ నాటి ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం ప్రజాస్వామ్య ధర్మము ననుసరించి, నిష్పక్షపాతంగా వ్యవహరించులాగున మీరు గట్టి ప్రయత్నము చేయగలరని, యీ విషయంలో మీరెంతమాత్రం వెనుకంజ వేయరని మేము నమ్ముతున్నాము. ప్రభుత్వం ప్రజాస్వామ్య ధర్మాన్ని పాటించక లోపాలు జరిపినపుడు, మీరు ఆ లోపాలను సరిదిద్ది నిష్పక్షపాతంగా పరిపాలనా వ్యవహారం జరుగునట్లు తోడ్పడగలరని, ప్రజల భాషలోనే-తెలుగు భాషలోనే-ప్రభుత్వ వ్యవహారము, శాసన సభా వ్యవహారము జరుగునట్లు చూడగలరని మేము సంపూర్ణంగా విశ్వసిస్తున్నాము. మన భారతదేశంలో ప్రజాస్వామ్యం అభివృద్ధి కావాలంటే, ప్రభుత్వ వ్యవహారాలు ప్రాంతీయ భాషలోనే జరగాలనేది, ప్రభుత్వ పరిపాలన ప్రాంతీయ భాషలో జరగాలనేది అన్ని రాజకీయ పక్షాలు అంగీకరించిన విషయము. అది ప్రజలందరి యొక్క ఏకాభిప్రాయము. తమ ఆధ్వర్యంలో ప్రభుత్వ వ్యవహారాలు తెలుగు భాషలో జరుగునట్లు ప్రయత్నించ గలరని ఆశిస్తూ, తమరు సభా పతిగా ఏకగ్రీవంగా ఎన్నుకోబడినందుకు మరియొక సారి హృదయపూర్వకంగా ధన్యవాదాలు అర్పిస్తూ సెలవు తీసుకొంటున్నాను.

* *శ్రీ తెన్నేటి. విశ్వనాథం (మాడుగుల)*:—అధ్యక్షా, మీకు నా హృదయ పూర్వకమైన అభినందనలు. మెజారిటీలో ఉన్న పార్టీ వారు నియామకం చేశారనే అర్హతేగాక, మీరు యిదివరలో, దేశ స్వాతంత్ర సమరంలో చేసిన త్యాగం యీ అర్హతను మరింత యినుమడింప జేసింది. దేశములోవున్న ముఖ్యమైన శాసన సభలలో మన శాసన సభ ఒకటి. ఇటువంటి శాసన సభ యొక్క గౌరవాన్ని కాపాడడానికి మీవంటి స్వేచ్ఛ, స్వాతంత్ర్యాలు కలిగినవారే తగిన అధ్యక్షులని నేను ప్రత్యేకంగా చెప్పనక్కరలేదు. ఇక్కడ వున్న మూడువందల మంది సభ్యుల అభిప్రాయంకూడా అదేనని మనవిజేస్తున్నాను. శ్రీ సంజీవరెడ్డి గారు మాట్లాడుతూ నేటినుండి మిమ్మల్ని కాంగ్రెసువారిగా భావించక పోయినప్పటికి వారి చిక్కులను గమనిస్తూ వుండండి అని అన్నారు. అయితే మా చిక్కులను కూడా బాగా గమనించండి అని మేము మనవి జేస్తున్నాము. వారు 176 గురు. వారికేమి చిక్కువున్నది? చిక్కు ఏమైనావుంటే మాతో స్థలాలు మార్చుకొమ్మని మనవి జేస్తున్నాను. మాకు హెచ్చు చిక్కులు వుంటాయనే సంగతి మీకు తెలియనిదికాదు. ఇప్పటికి మేము ప్రతిపక్షమందు నూటయిరవై రెండు మందిమో, యిరవై ముగ్గురమో వున్నాము, ఇంకా ఒక పక్షంగా ఏర్పాటు కాలేదు, త్వరలో అదికూడ జరుగుతుంది. అయినా, మాది మైనారిటీ కాబట్టి ఏ రూలు గాని, ప్రిసిడెంటుగాని అర్థము జేసుకొనే సమయములో ఏదయినా అనుమానం వస్తే, ఆ బెనిఫిట్ ఆఫ్ ది డౌట్ (benefit of doubt) అంతా ప్రతి పక్షానికి యివ్వాలని మీకు మనవి జేస్తున్నాను. అది నాయ్యంకూడ. ఎందుకంటే మెజారిటీ, మైనారిటీల ఎడల ఇన్‌వర్స్ ప్రపోర్షన్‌లో వుండాలి మీ అభిమానం అంతా. మెజారిటీ అక్కడ వుంది కాబట్టి మీ అభిమానం ఇక్కడ వుండాలి. ఎందుకంటే - అవసరమైనప్పుడు మెజారిటీలో నున్నచో వారి జాగ్రత్త వారు

పడగలరు. చేతులు లెక్కపెడితే వారు చెప్పిందే చెల్లిపోతుంది. అయితే కేవలం చేతుల లెక్కతోగాక, బుద్ధిబలంమీద మన కార్యక్రమమంతా జరుగుతుందనే ఆత్మ విశ్వాసం మాకు కలిగించడానికి, ప్రపంచానికి అలాగు తెలియజేయడానికి కూడా, ఆ బాధ్యత, ఆ అవకాశం, ఆ గౌరవం అంతా మీ చేతిలో వుంది. శ్రీ సుందరయ్యగారు, శ్రీ లచ్చన్నగారు చెప్పిందికూడా యిదే అయినప్పటికి, బహుశా వేరే భాషలో నేను మనివి జేస్తున్నాను.

ప్రతిపక్షం బలంగావుంది కాబట్టి బలమైన అధ్యక్షులు కావాలని శ్రీ సంజీవ రెడ్డిగారు ఎక్కడో చెప్పినట్లు జ్ఞాపకం. మంచిదే. ఆయన చెప్పడం బాగుంది. ఆ బలం కొంచెం, మెజారిటీపై ప్రయోగించండి. మీరు బలవంతులని మాకు తెలుసు. ఆ బలం మాయందు అభిమానంగాను, వారియందు కాఠిన్యంగాను—అంటే, టాక్సేషన్ మెజర్స్‌కు సంబంధించి హైకోర్టు, సుప్రీంకోర్టు డౌట్ వున్నప్పుడు గవర్నమెంటుకు వ్యతిరేకంగా, స్ట్రిక్టుగా యింటర్‌ప్రెట్ చేసే విధంగా, రూల్సు యింటర్‌ప్రెట్ చేసే సమయములో అనుమానం వున్నప్పుడు మెజారిటీకి వ్యతిరేకంగాను, మాయందు అభిమానంగాను—వుండమని మనవి చేస్తున్నాను. అంటే తప్పుచేయమని నేను ఎన్నడూ చెప్పను. అనుమానం వున్నచోట మీ ఆదరం, అభిమానం మాకు వుండాలి. శ్రీ లచ్చన్నగారు చెప్పినదానిలో యింకొక మాట కూడా వుంది. ఏ వ్యక్తికి కూడ తక్కువగాని అవకాశాలతో, గౌరవంతో వ్యవహరించేందుకు అవకాశం మీ హయములో కలుగుతుందనే విశ్వాసం మాకు వుంది. అధ్యక్షా, మరొకమారు మీకు నా హృదయపూర్వకమైన అభినందనలు.

* శ్రీ యం. వి. రాఘవరావు (ప్రత్తిపాడు):— అధ్యక్షా, తాము ఏకగ్రీవముగా శాసన సభాధ్యక్షులుగా ఎన్నుకొనబడినందుకు హృదయపూర్వకముగా అభినందిస్తున్నాను. ఈ సమయములో నేను తమ దృష్టికి ఒక విషయము తీసుకు రాదలచుకున్నాను. స్వాతంత్ర్యము రాకముందునుండీగూడ రాజకీయములలో వుండి, ఎంతో అనుభవమును సంపాదించిన నాయకులెంతోమంది యీ సభలో యీనాడున్నారు. అంతేగాక, కొత్తగా ఎన్నుకొనబడిన సభ్యులుగూడ యిక్కడ వున్నారు. వారు తమ, తమ ఉద్దేశాలను యీ సభలో వెల్లడిచేయడానికి తాము ఎక్కువ అవకాశము యివ్వవలయునని కొత్తగా వచ్చిన సభ్యులతరఫున నేను ప్రార్థిస్తున్నాను. తాము అన్ని పార్టీలచేత ఏకగ్రీవముగా ఎన్నుకోబడినందుకు మరొకసారి నా హృదయపూర్వకమైన అభినందనలు తెలియజేస్తూ యింతటితో సెలవు తీసుకుంటున్నాను.

* శ్రీ వి. రాజగోపాల నాయుడు (తవనంపల్లి):— అధ్యక్షా, తాము ఏకగ్రీవముగా ఎన్నుకోబడినందుకు నా హృదయపూర్వకమైన అభినందనలు తెలియజేస్తున్నాను. ఇంతకుముందు శ్రీ విశ్వనాథంగారు అన్నట్లుగా ముఖ్యమంత్రిగారు ఒకచోట మాట్లాడుతూ ప్రతిపక్షము బలముగా వున్నది కాబట్టి స్ట్రాంగ్‌మాన్ స్పీకరుగా వుండాలి అన్నారు. స్ట్రాంగ్‌మాన్ స్పీకరుగా వుండాలి అంటే నేను అర్థంచేసుకోగలను, కాని ప్రతిపక్షం బలంగా వుందిగాబట్టి స్ట్రాంగ్‌మాన్ స్పీకర్‌గా

వుండాలి అనడంలో ఏముందో నాకు అర్థంకావడంలేదు. వారు మాట్లాడుతూ వారికున్న యిబ్బందులనుగూడ తాము గమనించాలన్నారు. మీరు తప్పక స్ట్రాంగ్ మాన్‌గా వ్యవహరిస్తారనే విశ్వాసం నాకు వున్నది. ఇంకొక ముఖ్యవిషయం నేనీ సందర్భంలో చెప్పవలసివున్నది. సాధారణంగా రూలింగ్ పార్టీ అనేక శాసనములను చేస్తూ వుంటుంది. వారికి అవకాశము వున్నది. కాని వారు ప్రజోపయోగకరమైన శాసనాలు అవసరమైన సమయములో ప్రవేశపెట్టినప్పుడు ప్రతిపక్షము అయినా దానిని ప్రవేశపెట్టే సౌలభ్యము తాము కల్పిస్తే చాలా బాగుంటుందని నేను మనవి జేస్తున్నాను. ఇంతకుముందు దానిలో కొంత ప్రయత్నముకూడ జరిగినది. ప్రతిపక్షమునుండి వచ్చేవాటిని యీ సభలో పంచుట జరిగినది. కాని వాటిని యావత్ ఆంధ్రదేశము తెలుసుకునే అవకాశం కల్పించ వలసిన అవసరం ఎంతయినా వున్నది. తద్వారా రూలింగ్‌పార్టీపై వాటిని తీసుకువచ్చేందుకు వత్తిడి చేయడానికి వీలుకూడా వుంటుంది. ఆ సాంప్రదాయ మును తాము అమలునకు తీసుకువస్తారని నేను విశ్వసిస్తున్నాను. అంతేకాకుండా ప్రతి పక్షాల్లో ఎప్పుడూ తక్కువ మంది సభ్యులే ఉంటారు. ప్రతి పక్షాలకు Timings fix up చేసేటప్పుడు ఎక్కువ weightage ఇవ్వాలని ఒక సాంప్రదాయం ఉన్నది. అటువంటి weightage ప్రతి పక్షాలకు తప్పనిసరిగా ఇవ్వాలని కోరుతున్నాను. మీ ఎన్నిక రాయలసీమకే కాకుండా ఆంధ్రప్రదేశ్‌కే గౌరవ ప్రదం కాగలదని మీరు తప్పనిసరిగా మీ కర్తవ్యాన్ని చాలా శక్తి సామర్థ్యాలతో నిర్వహించగలరని ఆశిస్తూ విరమిస్తున్నాను.

*Sri Mohd. Ismail* (*Samalkot*) :— Mr. Speaker, Sir: I rise to congratulate you on your unanimous election as hon. Speaker of this august Assembly. I am very happy that our hon. Leader of the House, Sri N. Sanjiva Reddy, while congratulating you, said that you would give up affiliations to the party as soon as you have been elected Speaker to this great Assembly. The hon. Leader of the Opposition, Sri P. Sundarayya while congratulating you said that opposition members should be given more opportunities of expression of opinion. We feel that the opposition now in this Assembly is so strong that they are almost equal to the members of the party in power. So, if the rule that the opposition members should be given more opportunities is implemented, perhaps, the members belonging to the party in power would be deprived of opportunities of expression; and there will be many occasions here in this Assembly where every hon. Member of this House would like to speak and express his opinion. Therefore, Sir, you as the guardian of this House and guardian of every hon. Member here, should protect the legitimate rights of every hon. Member so that he can express his opinion, especially concerning his constituency. Not only that, Mr. Speaker : you, as the guardian of this House should lend both your ears and eyes to both the sides — — to the opposition and to the party in power. Sometimes there is a controversy that the Speaker always lends his ears and eyes to the opposition. Here, you must divide your eyes and ears to both sides equally so that the members of this side also may speak and express their opinion. I hope that the controversy between the ears and eyes will not be there and you will be able to lend us your ears and the

opposition your eyes. So you may divide your ears and eyes equally. Both the sides should be equally treated and I hope that you will give equal opportunities to every member of this House.

With these few words, Sir, I express my hearty congratulations on your election as Speaker, of this August Assembly.

*శ్రీ వి. గున్నయ్య:*—(*కొత్తూరు*): అధ్యక్షా, తమరు ప్రజాసేవలో ఎంతో నిమగ్నులైనవారు. తమరు ఈ పెద్ద రాష్ట్రశాసన సభకు అధ్యక్షులైనందున నేను హృదయ పూర్వకంగా హరిజనులందరి తరఫున వందనాలు అర్పిస్తున్నాను. ప్రతిపక్ష నాయకులందరు తమకు కృతజ్ఞత చెప్పారు. మేము ఎన్నికలలోచాలా దెబ్బతిన్నాము, అధ్యక్షా, చంపలేదు కాని చంపినంత పనిచేసారు అధ్యక్షా, మీ పార్టినాయకులు మీపార్టి తరఫున మిమ్ములను గౌరవించారు. అయినా ఈ రోజులగాయతు మీ పార్టి విషయాలలో మీరు లేకుండా అయి, 300 మంది శాసన సభ్యులున్న ఈ సభకు మీరు అధ్యక్షులైనారు. వచ్చేసారి ప్రతిపక్షాలకు హెచ్చు అవకాశం ఇస్తే ఇవ్వవచ్చునుకాని ఈ 10 రోజులు మాత్రం మాపార్టీకే హెచ్చు అవకాశం ఇవ్వాలని కోరుతున్నాను. ఈ పది రోజులలో మాకు కొట్టిన దెబ్బలు మీ ద్వారా ప్రజానీకానికి తెలియచేసుకోవాలి కాబట్టి గ్రామాలలోవారు మేము చేసుకున్న యుద్ధాన్ని తమద్వారా ప్రజలకు రుజువుచేయాలి కాబట్టి అటువంటి అవకాశం మా అందరికి కలుగ చేస్తారని ఆశిస్తూ తమకు హృదయ పూర్వక వందనాలు సమర్పిస్తూ సెలవు తీసుకుంటున్నాను.

* *శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య:*— (*సత్తెనపల్లి*): అధ్యక్షా, తమరు సభాపతిగా ఎన్నుకో బడినందుకు నా అభినందనలు, తమరు జాతీయోద్యమంలో ఎంత సేవచేశారో వ్యక్తిస్వాతంత్ర్యం కోసం అంత గట్టిగా నిలబడిన నిపుణులు. మీకు తెలుగు మాతృభాష, ఇంగ్లీషు అభిమాన భాష, ఇంగ్లీషు భాష లో మాట్లాడడం అంటే మీకు ఎంతో సరదా, ఆ భాష చాలా అమోఘంగా మీరు ఎటుత్రిప్పితే అటు నడుస్తుంది. ఈ పరిస్థితులన్నీ ఆలోచించుకుంటే, మీరు ఎన్నుకోబడిన పరిస్థితి చూచుకుంటే మాకు సంతోషం వేస్తుంది. మనది ఫెడరల్ రాజ్యాంగం అయినప్పటికి అమలు జరపడం మాత్రం యూనిటరీ పద్ధతిలోనే నడుస్తోంది. రాష్ట్ర శాసన సభకు అధ్యక్షులు కాగానే ఈ సావరిన్ బాడీకి అధ్యక్షులు కావడంతో రాష్ట్రానికి ఉన్న సర్వహక్కులు రక్షించ వలసిన బాధ్యత మీపై ఉన్నది. కేంద్రం వీలైనంత వరకు ప్రతిచిన్న సందర్భములోను constitutional provisions వున్నా, Executive ప్రతి నిమిషం రాష్ట్ర హక్కుల మీద రాష్ట్రస్వాతంత్రం మీద encroach అవడం జరుగుతోంది. రాజ్యాంగాన్ని చేత్తో పట్టుకొని రాష్ట్ర హక్కులను రాష్ట్ర ప్రజల స్వాతంత్రాన్ని రక్షించవలసిన బాధ్యత మీపై ఉన్నది. ఈ శాసన సభ సావరిన్ బాడీ; పార్లమెంటు సావరిన్ బాడీ-రెండూ సావరిన్ బాడీస్. రెండింటికి వైరుధ్యం వస్తే ఎవరిది వారిదే అని ఇదివరకు ఇక్కడి స్పీకర్ గారు చెప్పారు. లోక్ సభలో అనంతశయనం అయ్యంగారు కూడా రూలింగ్ ఇచ్చారు. ఈ సావరిన్ బాడీ యొక్క సావరానిటీ నిలబెట్టడానికి మీరు ఉన్నత స్థాయిలో హుందాగా నిర్వహిస్తారని భావిస్తున్నాను. తెలుగు మాతృ భాష అయినా ఇంగ్లీషు మీ

అభిమాన భాష కావడంతో మాకు కొంత భయంగా ఉంది. ముమ్మల్ని అందరిని షేక్స్పియరన్ లాన్గ్వేజి నేర్చుకో వాలంటారేమో అని భయంగా ఉంది. మీ పేరు స్పీకర్గా వినగానే తెలుగుభాష సంగతి ఏమి అవుతుందా అనిపించింది. మీరు తెలుగులో చక్కగా మాట్లాడగలరు; వ్రాయగలరు. భా షా రా ష్ట్రా ల సిద్ధాంతంలో ఇది ప్రధాన భాగం. భాషను ఉన్నతస్థాయిలోనికి తీసుకురావా లంటే అది రాజకీయ భాష కావాలి. ఆ విధంగా ప్రభుత్వం తీసుకురావాలి. కర్నూలులో ఉండగా ఒక తీర్మానంచేశాము. ఇక్కడకు వచ్చిన తరువాత సంజీవరెడ్డిగారు ముఖ్యమంత్రిగా వుండగా ఒక స్పెషల్ ఆఫీసరును వేస్తాము అన్నారు. తరువాత సంజీవయ్య గారు ముఖ్యమంత్రిగా ఉండగా ఇంకా ముందుకు తీసుకోపోయారు. కాశేశ్వరరావు గారు సభాపతిగా వుండగా ఇంకా కృషిచేసి గ్లాజరీ మొదలైనవి తయారు చేయించారు. దాదాపు అంతా పరిపూర్ణ స్థితిలోనికి వచ్చింది. తెలుగును అధికార భాషగా మీ చేతులతో చేయాలని, తప్ప కుండా చేస్తారని మిమ్మలను కోరుతున్నాను. ఆ విధంగా ఒక శాసనంచేయాలి. అంతేకాకుండా శాసనసభకు Executive కు ఎక్కువ సంబంధం ఉండకూడదని శాసనసభ ఇండియా రాజ్యాంగం ప్రకారం ప్రత్యేక సెక్రటేరియట్ కలిగి ఉండా లనే ఉద్దేశంతో చాలాకృషి జరిగింది. చివరకు ఒక అంగీకారానికికూడా వచ్చారు. కాశేశ్వరరావు గారు కూడా చాలా కృషిచేసి చివరరోజులలో సభాధ్యక్షుని సెక్రటేరియట్, ఆ సెక్రటేరియట్ క్రింద ఉండకుండా ఉండాలనే అభిప్రాయంతో ఉన్నారు.

అది దాదాపుగా చరమదశకు వచ్చింది. అది మీ అధికారంలో అమలు జరపా లని చెబుతున్నాను. తరువాత శాసనసభ్యులకుండే సమస్యలున్నాయి. ముఖ్య మంత్రి గారు వారి యిబ్బందులను గురించి చెప్పారు. వారికి ఇబ్బందులు ఉన్న మాట నిజమే. ప్రతిపక్ష సభ్యులకు కూడా ఇబ్బందులున్నాయి. నాకు తెలుసును. మీరు ప్రతిపక్షంలో ఆరు సంవత్సరాల ఆరు నెలలు ఉన్నారు. ఆరు నెలలు మాత్రం ప్రభుత్వంవైపు వెళ్ళారు. ఇప్పుడు ఒకరోజు మాత్రం ప్రభుత్వపక్షంలో ఉన్నారు. తరువాత ఏపక్షానికీ చెందనివారుగా వచ్చారు. ప్రతిపక్షం ఇబ్బందులు మీకు తెలుసును. ప్రభుత్వానికి ఎంత అండఉందో వారిని ప్రొటెక్టు చేయటానికి ఎంత మెషీనరీఉందో తెలుసును. ప్రతిపక్ష సభ్యులు వాస్తవ పరిస్థితులను తెలిపి ఆక్షేపణ చెప్పాలంటే అవకాశంలేనేలేదు. సాధారణంగా స్పీకరు ప్రభుత్వం, చెప్పిందే ఒప్పుకుంటాను—అనే పద్ధతి ఉంటుంది. ఒప్పుకోవద్దని చెప్పడంలేదు. ఇవ్వవలసిన ఆ పర్చ్యూనిటీ యివ్వకపోతే ఎక్స్పార్టీ నిర్ణయంలో పడిపోయిన వారవుతారు. మీరు ఆ ఇబ్బందిపడిన వారిలో ఒకరని తెలుసును. ప్రతిపక్షంలో ఉండి మీరు మాటలాడడానికి వీలులేని పరిస్థితివచ్చిన ఆ అనుభవంమీకుంది. అటు వంటి అనుభవం కలిగిన మీరు అధ్యక్షులు కావడం సంతోషంగాఉంది. అందుచేత మిమ్మలను కోరేదిఏమంటే ప్రతిపక్షంలో ఉన్నవారికి అన్నిఅవకాశాలుయివ్వాలి. మిత్రులు ప్రతిపక్షం, ప్రభుత్వపక్షం సమానంగా ఉందన్నారు. కాని అదిసరికాదు. రెండింటికి సంఖ్యాబలం సమానంగాలేదు. ప్రభుత్వానికి State machinery ఉంది. లెనిన్ గారు "State and Revolution" అనే పుస్తకంలో స్టేటుకి ఎంత భీకర రూపంఉన్నదో వ్రాశారు. దానినిబట్టి ప్రజాప్రతినిధులయిన ప్రతిపక్ష సభ్యులకు

రక్షణ యివ్వవలసిన బాధ్యత తమమీద ఉంది. తరువాత అనేక శాసనాలను ఆంధ్రవి తెలంగాణాకు, తెలంగాణావి ఆంధ్రకు విస్తరింప చేసుకొన్నాము. ఆ సందర్భంలో చాల సమస్యలను ఎదుర్కొన్నాం. ఆ శాసనముల క్రోడీకరణ జరుగలేదు. రేపు ఏదయినా ఒక చట్టానికి సవరణ తెచ్చినపుడు చర్చచేయాలంటే అసలు ఆక్టులో ఉన్నరూపంఏమిటో ఎవరికీ తెలియదు. మీరు సిద్ధహస్తులు. క్రిమినలు, సివిలు న్యాయశాస్త్రం తెలిసినవారు. ఆక్టు చేతిలోలేకపోతే పొరపాట్లు జరిగి దాని పర్యవసానంగా కోర్టులలో ఎట్లాఉంటుందో తమకు తెలుసును. ఏబిల్లు అయినా వచ్చినపుడు దానికి కావలసిన మెటీరియల్ అంతా, తెలుగు అనువాదంతో సహా కాశేశ్వరరావుగారు సభ్యులందరికీ అందజేయించేవారు. అటువంటి సంప్రదాయాలనునిలిపి వాటిని యింకా ముందుకు తీసుకుపోయి ఆంధ్ర ప్రజాస్వామిక జీవితాన్ని ప్రతిబింబిస్తారనీ, భారతదేశ ప్రజాస్వామిక జీవితాన్ని శాసనసభా జీవితాన్ని పార్లమెంటరీ సాంప్రదాయాలను ఉన్నతస్థాయికి తీసుకొని వెళ్లుదురని ఆశిస్తూ తమకు మరొకసారి అభినందనలు చెబుతూ ముగిస్తున్నాను.

మిస్టర్ స్పీకర్ :— గౌరవ సభ్యులు చాలమంది మాట్లాడవలసిఉంది, త్వరగా ముగించవలెనని కోరుతున్నాను.

*శ్రీ ఎల్. లక్ష్మణదాసు ( పాతపట్నం ):— అధ్యక్షా, తమరు ఏకగ్రీవంగా స్పీకరుగా ఎన్నికయినందుకు అభినందనలు అర్పిస్తున్నాను. ఆంధ్ర ప్రదేశ్ ఏర్పడిన తరువాత స్పీకరు ఎన్నిక ఏకగ్రీవంగా జరగడం ఆంధ్రదేశానికి శుభసూచన అని నేను భావిస్తున్నాను. తమరు అనుభవశాలురు. శాసన సభలోనేకాదు, దేశంలో కూడా అనేక ఉద్యమములలో ఎంతోపాత్ర తీసుకున్నారు. ఈ ఈ అసెంబ్లీలో మాత్రం ప్రతిపక్ష సభ్యులు చెప్పినట్లు కేవలం వారిప్రక్కనే ఉండాలనడం న్యాయంగా లేదనుకుంటాను. నేను పది సంవత్సరాల అనుభవాన్ని బట్టి చెబుతున్నాను. హెచ్చుకాలం ప్రతిపక్ష సభ్యులకే వెళ్ళుతున్నది, కాని కాంగ్రెసుపక్ష సభ్యులకు హెచ్చుఅవకాశాలు లేకపోవడం జరుగుతూనే ఉన్నది. అందుచేత తమరు అన్ని విషయాలు బాగాతెలిసినవారు. అనుభవశాలురు.

మిస్టర్ స్పీకర్ :— దయచేసి దీనిని వివాదాంశముగా పరిగణించకండి. సభ్యులకు సమాన అవకాశాలుంటాయని మనవి.

*శ్రీ ఎల్. లక్ష్మణదాసు:— సమానావకాశాలను కలుగజేయాలని కోరుతూ తమరు ఏకగ్రీవంగా ఎన్నికయినందుకు మరొకసారి అభినందనలు అర్పిస్తున్నాను.

*శ్రీ బి. శ్రీరామమూర్తి (విజయనగరం):— అధ్యక్షా, తమరు ఏకగ్రీవంగా ఎన్నికయి అపూర్వమైన గౌరవాన్నిపొందిన సంతోష సమయంలో నా హృదయపూర్వకమైన అభినందనలు అర్పిస్తున్నాను. నిజానికి ఏకగ్రీవంగా ఎన్నికైన తమమీద బాధ్యతాభారం చాలగురుతరమైనది, పెద్దదీ. తమకున్న అపూర్వమైన కార్యదీక్ష, విజ్ఞానంతో చాల సక్రమంగా విజయవంతంగా నిర్వహిస్తారనే నమ్మకం, విశ్వాసం నాకు, అందరికీ కూడా ఉందనడంలో సందేహంలేదు. ముందుగా మాటలాడుతూ శ్రీ విశ్వనాథం గారు సందేహం వచ్చినప్పుడు దాని ప్రయోజనం ఎవరికిచెందాలనే విషయం చెప్పారు. వారి ఆలోచనచూస్తే

నదీజలాల పంపిణీ విషయంలో పైరాష్ట్రాలు ఏరకంగా చెబుతున్నవో అదేరకంగా ఉందనిపిస్తున్నది. ఏమయినప్పటికీ సందేహంకలిగితే అనుమానం కలిగితే దాని ప్రయోజనం వారికి సిద్ధించాలని చెప్పారు. నిజానికి అటువంటి అనుమానం, సందేహం కలుగకుండా చాలస్పష్టంగా బలంగా నిర్ణయం తీసుకోగలుగుతారనే సంపూర్ణ విశ్వాసం మాకందరికి ఉంది. ఏమైనా అటువంటి అనుమానం ప్రతి పక్షంలో ఉన్నవారికిఉండి దాని ప్రయోజనం మాకు కలిగితేదానికి పూచీ, బాధ్యత మాదితాదు. సర్వోత్తమమైన సాంప్రదాయాలు నెలకొలిపి దక్షతతో నిర్వహిస్తారనే విశ్వాసం మా కందరికీ ఉంది. రానున్న అయిదు సంవత్సరాలలో మా కందరికి సమాన అవకాశాలు కలుగజేసి విజయవంతంగా నిర్వహిస్తారని ఆశిస్తూ తిరిగి అభినందనలు తెలియజేస్తున్నాను.

*శ్రీ జి. రామస్వామిరెడ్డి (పెదకూరపాడు):— అధ్యక్షా, మీరు ఏకగ్రీవంగా సభాధ్యక్షులుగా ఎన్నుకోబడిన సందర్భంలో సభాధ్యక్షులుగానే కాకుండా శాసనసభ్యులుగా కూడా ఏకగ్రీవంగా ఎన్నుకోబడ్డారు. అది మీకు అపూర్వమైన గౌరవమని చెబుతున్నాను. మీరు సభాధ్యక్షులుగా మాకు లభించడం మా అదృష్టం అనుకుంటాను. మీరు రాజకీయాలలో అనేక త్యాగాలుచేశారు. స్వతంత్రపోరాటంలో ఎన్నోపర్యాయములు జైలుకు వెళ్ళారు. కర్నూలుజిల్లా అధ్యక్షులుగా ఉండి ఎన్నో కార్యక్రమాలు చేశారు. 1942 సంవత్సరంలో యావద్భారతదేశంలో ఉన్న రాజకీయ నాయకులందరూ జైలుకు వెళ్ళిన రోజులలో అందుకు నిరసనగా మీ ప్రాక్టీసు వదులుకొని జిల్లాబోర్డులో ప్రప్రథమంగా నిరసనగా వ్రాసినతీర్మానం ఏకగ్రీవంగా ఆమోదింపచేశారు. 1942 సంవత్సరంలో మీరు జైలుకువెళ్ళి అనేక కష్టాలు పడ్డారు. తరువాత మీరు జిల్లాబోర్డు అధ్యక్షులుగా ఉండగా అప్పుడు మదరాసు ప్రభుత్వం జిల్లాబోర్డుల పరిపాలనా వ్యవహారాన్ని పరిశీలించవలసినదిగా ఒక కమిటీనివేశారు. వాసుదేవన్ కమిటీవారు పరిశోధించి కర్నూలుజిల్లా బోర్డు పరిపాలన చాల దక్షతతో జరిగిందని కాంప్లిమెంటు "పే" చేశారు. తమ పరిపాలనా దక్షతకు అది నిదర్శనం. మీరుఎంతో సమర్థులు. మీ యొక్క సమర్థతతో మన శాసనసభకు ఎంతోఉపకారం కలుగజేస్తూ మీ సేవలను సభకు అందజేసే సందర్భాన మీకు నా నమస్కారాలు చెబుతున్నాను.

* శ్రీ ఇ. అయ్యపురెడ్డి (మిడుతూరు):— అధ్యక్షా, కర్నూలు జిల్లాలో స్వాతంత్ర్య పోరాటాన్ని, కాంగ్రెసు ఉద్యమాన్ని నడిపించినటువంటి అగ్రనాయకులలో తమరు అగ్రులు. గత ౪౦ సంవత్సరాల రాజకీయ జీవితములో కష్ట సుఖాలు ఒడుదుడుకులు, మిట్టపల్లాలు, మెరుగు తరుగులు ఎన్నో చూశారు. 6 మాసాల క్రిందట మీరు ఎన్నికలలో పాల్గొనను అనే ఒక నిశ్చయానికి వచ్చారు. కాని జిల్లాలో వున్న ప్రజానీకము, నాయకులు అందరు కలిసి మరల మీరు ఈ ఎన్నికలలో పాల్గొనాలని వత్తిడి తీసుకొనివచ్చిన మీదట అంగీకరించారు. కర్నూలు జిల్లా అంతా, ప్రజానీకం అంతా, మీ వెనుక వుంది. మీరు చేసిన త్యాగాన్ని గుర్తించారు. కనుకనే కోయలకుంట్లనుండి పోటీలేకుండా ఎన్నికయినారు. అదే దృష్టాంతమని చెప్పవచ్చు. రాజకీయాలలో ఒక పరిపక్వమైన దృక్పథానికి మీరు వచ్చారు. జయాపజయాలు కష్టసుఖాలు అన్ని చూశారు

కనుకనే అపజయం పొందినపుడు ఉద్వేగాన్ని, జయంపొందినపుడు ఉత్సాహాన్ని కనపరచక రాగము, భయం, నిశ్చితత్వాన్ని తెలియచేశారు. అందుచేతనే పార్టీలోను, శాసనసభకు అధ్యక్షునిగాను ఎన్నిక కావడం జరిగింది. గత 14 సంవత్సరాలనుంచి రాజకీయ జీవితములో అయితేనేమి, న్యాయవాద వృత్తిలో అయితేనేమి మీతో నాకు సన్నిహితమైన పరిచయం కల్గినది. చాల కేసులలో ఒకేవైపున, కొన్ని కేసులలో విభిన్నపక్షాల తరపున కలిసిమెలిసి పనిచేశాము. రాజకీయాలలో కలిసిమెలసి వున్నాము. కొద్దికాలం విడిపోయాము. కాని పరస్పరము వ్యక్తిగత గౌరవ ఆదరాభిమానాలకు ఎన్నడూ అడ్డమురాలేదు. మీతో విభేధించినవారితోకూడ మీ వ్యక్తిత్వముపైన విశ్వాసము, అభిమానము ఏమాత్రం లోటు లేకుండా ప్రవర్తిస్తూ వచ్చారు. 15, 16, 17 వ తేదివరకు కలిసి పనిచేస్తూ వచ్చాము. 17 వ తేదీన ఇద్దరం కలిసి వచ్చాము. మీరు అధ్యక్షులుగా ఎన్నిక కావడము తథ్యమని అందరికి తెలుసు. అయినప్పటికి ఎలాంటి చంచలత్వము లేకుండా చాల నిర్దుష్టముగా ప్రవర్తిస్తూ వచ్చారు. కేసుల విషయములలో పట్టుదలను చూపిస్తూనే వచ్చారు. ఈ అధ్యక్షస్థానాన్ని అంటీ అంటనట్లుగా అంగీకరిస్తూ వచ్చారు. అలాంటి ప్రణితమైన దృక్పథము, పూర్తిగా పండిన న్యాయశాస్త్ర నిపుణత మీకువుంది. మీరు ఈ సభను జయప్రదముగా నిర్వహించగలరని చెప్పడములో ఏమాత్రము సందేహము వుండదు. న్యాయవాద వృత్తిలోనుంచి విడిపోతున్నారని నా దుఃఖాన్ని తెలియచేస్తూ, ఈ అత్యున్నతమైన ఈ పదవిని మీ రాజకీయ జీవితానికి ఫలితముగా ఆక్రమించినందుకు మీకు ధన్యవాదాలు తెలియచేస్తూ విరమిస్తున్నాను.

* శ్రీ జి. సూర్యానారాయణ (రామతీర్థం):—అధ్యక్షా, మీరు శాసనసభ అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికయినందుకు హృదయపూర్వకముగా అభినందిస్తున్నాను. ఏకగ్రీవముగా, పోటీ లేకుండా సంజీవరెడ్డి గారు నాయకుడిగా ఎన్నికయినందుకు చాల సంతోషము. ఏరాష్ట్రములో చూసిన చాల వ్యతిరేకత కనపడుతున్నది. కాని మన రాష్ట్రములో సభా నాయకుడు సంజీవరెడ్డి గారు, సభాపతిగా మీరు పోటీ లేకుండా ఎన్నికయినందుకు చాల సంతోషము. మీ నాయకత్వములో త్వరలో మన రాష్ట్రము అభివృద్ధి చెందగలదనే విశ్వాసం, నమ్మకము నాకు వున్నది. మాట్లాడే అవకాశము ఒకపక్షానికే కాకుండా కాంగ్రెసు పక్షానికి కూడ అవకాశం ఇచ్చి, ఈ అయిదు సంవత్సరముల కాలములో తమ పదవిని జయప్రదముగా నిర్వహించగలరని నమ్ముతు విరమిస్తున్నాను.

* శ్రీ జి. బాపనయ్య (నిడుబ్రోలు):—అధ్యక్షా, తమరు ఏకగ్రీవముగా సభాపతిగా ఎన్నికయినందుకు నా హృదయపూర్వక నమస్కారములు. మన ఆంధ్ర దేశానికి అధికార భాషగా తెలుగును రూపొందించు కోవలసిన అవసరం ఎంతయినా వున్నది అని మనవి చేస్తున్నాను. తమిళ రాష్ట్రము అధికార భాషగా తమిళమును అంగీకరించినది. కాని మన రాష్ట్రములో మాత్రము అధికార భాషగా తెలుగును అంగీకరించడానికి వున్న అటంకాలు తెలియడము లేదు. మీ హయములో అయినా తెలుగును అధికారభాషగా చేయడానికి దోహదము చేయాలని మనవి చేస్తున్నాను. ఈ సభలో అనేక రకములయిన ఇబ్బంది

లుంటాయి. ప్రశ్నలకుసమాధానాలు 21 రోజులలోపల రావాలని రూల్సులో వున్న విషయము తమకు తెలిసినదే. కాని సంవత్సరాలు పడుతున్నది. ఈ విషయములో సభ్యుల హక్కులను రక్షించాలని మనవి చేస్తున్నాను. న్యాయ వృత్తిని గురించి శ్రీ అయ్యప్ప రెడ్డి గారు చెప్పారు. ఆ వృత్తిలో ఒక చెడు లక్షణమువుంది. మంచిని మంచిది కాదన్నట్లు చెప్పడం, చెడును చెడు కాదన్నట్లు చెప్పడము జరుగుతుంది. చెడును చెడుగాను, మంచిని మంచిగాను చూస్తు న్యాయవృత్తికి ఒక సంప్రదాయాన్ని కలుగచేస్తారని ఆశిస్తున్నాను. అనేక విధాలయిన ఇబ్బందులున్నాయి. Non Official Bills ను తీసుకరావడానికి వున్న టైమును ప్రభుత్వము వారు చాల సారులు హరిస్తూవుంటారు. ఈ విషయములో కూడ మా హక్కును రక్షించాలి. అసెంబ్లీకి కొన్ని కొన్ని విషయములలో రూల్సు వుండవు. పార్లమెంటులో పాటించిన సంప్రదాయాలను ఇంగ్లండులో పాటించిన సంప్రదాయాలను తమరు పాటించాలని చెవుతూవుంటారు. అటువంటి టైములో తమరు ఏది పాటించాలో నిర్ణయించి ఆ సాంప్రదాయాలను, పాటిస్తూ ఈ శాసనసభ మర్యాదను కాపాడుతూ మమ్మల్ని పార్లమెంటరీ విధానములో నడిపిస్తారని ఆశిస్తున్నాను. ఈ శాసనసభలో వున్నంతసేపూ తమరు సర్వాధికారులు, మీరు మమ్మలను బైటకు పంపించవచ్చును, వుంచవచ్చును, తమరు అటువంటి అధికారాలను మన శాసనసభ మర్యాదలకు, మన దేశ సాంప్రదాయాలకు భిన్నంగా వున్నప్పుడు వినియోగించుతూ నడిపిస్తారని విశ్వ శిస్తున్నాను. వైశేజ్ అనేది తప్పనిసరిగా సాంప్రదాయ ప్రకారం అపొజిషన్ పార్టికి వుంటుంది కనుక తమరు ఆ సాంప్రదాయాన్ని కూడ నిలబెట్టాలని కోరుతూ సెలవుతీసికొంటున్నాను.

**Sri T. V. Raghavulu* (*Gopalapuram*):— Nothing gives me more pleasure than to be able to congratulate you upon your unanimous election as Speaker of this House and I must also congratulate the Leader of the Opposition Party who is equally responsible for this decision. As Speaker, if I may be permitted to say so, you have no politics and it is equally true that the only privilege that a Speaker can claim is that he is not privileged to speak because we speak through you. Your experience at the Bar and your equipment in the field of Law and as an able advocate, I hope and trust that all these things will stand you in good stead in the discharge of your duties as Speaker. As a matter of fact, I know, several issues may arise in this House and as an able advocate you would be able to appreciate the view-points of all sections and your decisions will be in keeping with the dignity of this House. To you I would like to appeal that you will be the custodian of the rights and privileges of this House and you will be alert and zealous in protecting our rights. With these few words I take my seat.

* *శ్రీమతి బి. రుక్మిణీదేవి*:—అధ్యక్షా, తమరు రాయలసీమ వారు, చాల వెనుకబడిన ప్రాంతంనుండి వచ్చినవారు, తమకు కష్టసుఖములన్నీ తెలుసును. నేటి శాసనసభలో స్త్రీ సభ్యులము చాల తక్కువ సంఖ్యలో వున్నాము. పూజ్యులు, కీర్తిశేషులైన కాశీశ్వరరావు గారు అధ్యక్షులుగా వున్న కాలములో స్త్రీ సభ్యులకు ఏవిషయంమీదనైనా చర్చించడానికి ఎక్కువ కాలము, ఎక్కువఅవకాశం ఇస్తూ

వుండేవారు. వారు అలంకరించిన స్థానమును ఈ నాటినుండి తమరు అలంకరిస్తున్నారు. కాళేశ్వరరావు గారి వలెనే తమరు కూడ స్త్రీసభ్యులకు ఎక్కువ అవకాశమును, ఎక్కువ సమయమును ఇవ్వాలని కోరుతూ తమరు ఏకగ్రీవముగా ఎన్నికయినందుకు తమకు నాహృదయ పూర్వక నమస్కారములు అందచేస్తూ సెలవు తీసికొంటున్నాను.

* *Mrs. Roda Mistry*:—Mr. Speaker, Sir, while congratulating you I also take this opportunity to say a few words. You may think I have overstepped the limit a little in expressing them. Collectively, Sir, we women all over the world demand equality of right. But individually, we all realise that there are certain privileges we require to come up and to take our line with the men in the world. Especially the women of India because of our cultural heritage and of the domination of men over us for all these decades, want a little encouragement and as Srimathi Rukmnni Devi said, we were thoroughly spoilt by late Sri Kaleswara Rao, as such we appeal to you, Sir, to give us a few privileges such as allowing us to read out as we are not well-versed in speaking extempore and a little more time and consideration. We welcome you most heartily as Speaker of the Legislative Assembly.

* శ్రీ. వి రామచంద్ర రావు:—(మెడ్చల్) అధ్యక్షా, తమరు ఏకగ్రీవంగా ఈ సభకు స్పీకరుగా ఎన్నిక కావటం తమ నిష్పాక్షికతకు, తమ యోగ్యతకు నిదర్శనము. అయిదు సంవత్సరముల తరువాత మరో కొత్త శాసనసభ ఏర్పడేటప్పుడు అప్పటివారు తమను తప్పకుండా ఆదర్శంగా తీసుకొనే విధంగా తమరు వ్యవహరించగలరని మా నమ్మకము. కొంతమంది శాసనసభ్యులు మన ఆంధ్రప్రదేశ్ కు ప్రధాన భాష అయిన తెలుగు భాష యొక్క ప్రాధాన్యతను గుర్తించాలని చెప్పారు. ఆంధ్రప్రదేశ్ లో తెలుగు మాట్లాడేవారి సంఖ్య ఎక్కువగావుంది కనుక ఆ భాషకు తగిన ప్రాధాన్యం ఇవ్వవలసినదే. అందుకు అసెంబ్లిలో తెలుగును వ్యవహార భాషగా గుర్తించేటట్లు చేస్తారని విశ్వసిస్తున్నాను. దానితోపాటు భారత యూనియన్ లో అఫిషియల్ లాంగ్వేజ్ అయిన హింది భాషకు కూడ తగిన ప్రాధాన్యత ఇచ్చేవిధంగా తమరు ప్రయత్నించాలని కూడ మనవి చేస్తున్నాను. ఆంధ్రప్రదేశ్ లో తెలుగు భాషకు ప్రాధాన్యత ఇవ్వవలసినదే. కాని దానితోపాటు యూనియన్ భాష కాబట్టి హిందీభాషకుకూడా ప్రాధాన్యత ఇవ్వాలి. హింది అక్కడ అఫిషియల్ లాంగ్వేజ్ కాబట్టి దానిలో తగిన యోగ్యత సంపాదించటం భారతదేశంలో పుట్టిన ప్రతి నాగరికుడియొక్క కర్తవ్యము. కనుక దాని అభ్యుదయం కొరకు మనమందరం పాటుపడాలి. ఈ శాసనసభ ద్వారా దాని అభ్యుదయానికి మనమందరం పాటుపడాలి. దానికి మీరు దోహదమిస్తారని నా విశ్వాసము.

మన దేశంలో డి. యమ్. కె. లాంటి పెనుభూతాలు వున్నవి. వాటి యొక్క సెసెషనిస్ట్ పాలసీల వల్ల దేశానికి ఎంతో నష్టం కలుగుతుందనే మాట నిన్ననే జవహర్ లాల్ నెహ్రూగారు చెప్పారు. మనది ఫెడరల్ కాన్స్టిట్యూషన్. ఆ విషయాన్ని గుర్తించి మన యునిటరి టైప్ ఆఫ్ గవర్నమెంటును ధిక్కరిస్తాము. అది మనకు అవసరం లేదు, అది మన సాంప్రదాయాలకు వ్యతిరేకం అని తెలుసుకొన్నాము. అందుకే ఫెడరల్ టైప్ ఆఫ్ కాన్స్టిట్యూషన్ ను ఒప్పుకొన్నాము. అది ఒప్పుకొన్న పిమ్మట ఈ సెసెషనిస్ట్ పాలసీలను అణచటానికి ప్రయత్నించేయాలి.

తమలాంటి రాజకీయవేత్తలు, న్యాయవాద వృత్తిలో యోగ్యత, నిపుణత, అనుభవము కలిగినవారు అటువంటి సెసెషనిస్ట్ పాలసీగల వ్యక్తులను, వాటికి దోహదం చేసే వ్యక్తులను అరికట్టటానికి ప్రయత్నం చేయాలని మనవిచేస్తున్నాను. తమరు ఏకగ్రీవంగా ఈ శాసనసభకు స్పీకరుగా ఎన్నికయినందుకు తమను మరొకసారి అభినందిస్తూ సెలవు తీసికొంటున్నాను.

*శ్రీ ఎస్. అప్పలనాయుడు (గోలుగుండ):—అధ్యక్షా, తమతో నాకు ఎట్టి పరిచయము లేకపోయినప్పటికినీ, తమ జీవిత చరిత్రను గురించి విశేషాలు తెలియక పోయినప్పటికినీ, తమరు ఈరోజున ఈసభకు ఇంతమంది ఆమోదంపైన అధ్యక్ష స్థానాన్ని అలంకరించి నందుకు మిమ్ములను అభినందిస్తున్నాను. తదుపరి, మన సనాతనులు కొన్ని సాంప్రదాయమైన వాక్యములు చెప్పినారు. ఆత్మస్తుతి, పరనింద మాత్రము చేయకూడదనేటటువంటి సాంప్రదాయము మనకు ఉన్నది. ఆకారణంచేత తమరు ఏపార్టీలోనుంచి వచ్చినప్పటికీ, తమరు ఈ 300 మంది తాలూకు గౌరవాన్ని, న్యాయాన్ని కాపాడే పూచీ తమకు ఉన్నదని జ్ఞాపకం మాత్రము చేస్తూ నేను సెలవు తీసుకొంటున్నాను.

*శ్రీ వి. నారాయణరెడ్డి (మైదుకూరు):—అధ్యక్షా, తమరు ఏకగ్రీవంగా శాసనసభాధ్యక్షులుగా ఎన్నికైనందుకు నా హృదయ పూర్వకమైన అభినందనలు తెలుపుతున్నాను. ముఖ్యంగా, మాబోటి యువకులకు మీరు ఎక్కువ అవకాశాలు కల్పించి, మమ్ములను ప్రోత్సహించి, మమ్ములను అనుభవజ్ఞులుగా చేయగలరని నమ్ముతున్నాను. ఇక్కడ యువకులు, వృద్ధులు, వయోవృద్ధులు అనే భేదము నేను కల్పించినానని మీరు అనుకోకూడదని మనవి చేస్తున్నాను. మీరు న్యాయ వృత్తి నుండి వచ్చినటువంటివారు గనుక మీరు న్యాయముగా చట్ట సమ్మతముగా ఈ పదవిని నిర్వహించగలరనే విషయములో నాకు ఏలాటి సందేహము లేదు. మీకు ఈ సందర్భమున ప్రత్యేకంగా నమస్కారములు తెలుపుతూ సెలవు తీసుకొంటున్నాను.

*శ్రీ జి. చిన్న వెంకన్న (ఉర్వకొండ):—అధ్యక్షా, మీరు ఏకగ్రీవంగా ఈ శాసనసభకు అధ్యక్షులుగా ఎన్నికైనందుకు నాధన్యవాదాలు అర్పిస్తున్నాను. ఏకగ్రీవంగా ఎన్నిక అవడంలో ఒక విశిష్టత లేకపోలేదు. సాధారణంగా, ఒక పార్టీ ఇంకొక పార్టీతో పోటీచేయడము, ఆవిధంగా ఎలక్షనులో గెలవడమో, ఓడిపోవడమో జరుగుతూ ఉంటుంది. అయితే ఎలక్షనులో పోటీచేసి గెలవడం ప్రధానంకాదు. పోటీ చేయబడకుండా ఏకగ్రీవంగా ఎన్నుకో బడడంలోనే విశిష్టత ఉన్నది. బలిష్టమైన ప్రతిపక్షం ఇంతో అంతో ఉన్నప్పటికినీ, వారు మీకు పోటీ చేయకూడదనే అభిప్రాయానికి వచ్చారనే విషయం మీకు గుర్తుకు తేవలెనని అనుకొన్నాను. ఎందుకనగా, తమరు జాతీయ పోరాటములో కొన్ని సంవత్సరాలు పోరాడి, స్వాతంత్ర్య సంపాదనలో ఒక భాగస్వామిగా వ్యవహరించినారని, అంతేకాదు, దానికితోడు, local bodies లో నేమి, తదితర బాధ్యతగల పనులలో నేమి, బాధ్యత వహించి సరియైన పద్ధతులలో వ్యవహరించినారనే నమ్మకముతో విశ్వాసముతో ప్రతిపక్షమువారు మీకు పోటీ చేయకుండా విరమించినందుకు, మీరు అందరిని సమదృష్టితో సహానభావముతో

చూస్తూ ఈసభ కార్యక్రమములను క్రమబద్ధంగా నిర్వహిస్తారని ఆశిస్తున్నాను. అందరికిని మీపట్ల అటువంటి అభిప్రాయం ఉన్నందువలననే, మిమ్ములను ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు. కాబట్టి, మీపైన, విశ్వాసంతో నమ్మకంతో ప్రతిపక్షంవారు వ్యవహరించినారని వేరే చెప్పనక్కరలేదు. అది చెప్పనక్కరలేకుండానే ఈ ఏకగ్రీవ ఎన్నికే తెలియజేస్తున్నది. కాబట్టి మీరు ఈ సభ కార్యక్రమములలో, ప్రభుత్వ పక్షము, ప్రతిపక్షము అనుకోకుండా అందరిని సమాన దృష్టితో చూస్తూ, అందరికీ సమానావకాశములు కల్పిస్తూ కాశేశ్వరరావుగారివలె మీరుకూడా వ్యవహరిస్తారని ఆశిస్తూ ఇంతటితో విరమిస్తున్నాను.

*శ్రీ డి. వి. రమణారెడ్డి (దర్శి):—అధ్యక్షా, మీరు సభాపతిగా ఏకగ్రీవంగా ఎన్నికైనందుకు మిమ్ములను అభినందిస్తున్నాను. మీకు గల అపూర్వమైనటువంటి అనుభవముతో, ఈసభ మర్యాదలను చక్కగా కాపాడుతూ, మీపదవీ కాలములో చక్కని సాంప్రదాయాలను నెలకొల్పి, ఆంధ్రప్రదేశ్ చాలా మంచి పరిపాలన, మంచి సభా మర్యాదలు కలిగినటువంటిదని ప్రతిష్ట దెచ్చి ఆకీర్తిని మీరు దక్కించుకొంటారని, సభ్యుల హక్కులను కూడా మీరు చక్కగా కాపాడుతూ, వారి హక్కులకు ఏలాటి భంగములేకుండా చూస్తారని ఆశిస్తూ ఉన్నాను. మీరు పోటీలేకుండా స్పీకరుగా ఎన్నికకావడమే కాకుండా అసెంబ్లీకి కూడా ఏలాటి పోటీ లేకుండా ఎన్నికకావడం అనేది ఆంధ్రప్రదేశ్‌లో మొదట బోణీ కావడం మీదే. అటువంటి ఘనత, గొప్పతనము మీకే మొదట దక్కినది. అందుకు మిమ్ములను మరీమరీ అభినందిస్తున్నాను.

*శ్రీ కె. రామయ్యా చౌదరి (నందిపాడు):—అధ్యక్షా, తమరు ఈశాసన సభకు అధ్యక్షులుగా ఏకగ్రీవముగా ఎన్నికైనందుకు మిమ్ములను అభినందిస్తున్నాను. ఈ ఆంధ్రప్రదేశ్ శాసనసభకు మాబోటి అనుభవము తక్కువగలవారు చాలామంది వచ్చినాము. కనుక మమ్ములను మీరు సక్రమమైన పద్ధతులలో నడుపుతూ, మాకు సహాయభూతముగా ఉంటూ, మేము ఏవైనా పొరబాట్లు చేసినాకూడా, వాటిని తప్పుగా తీసుకోకుండా, తెలియని విధానములో తీసుకొని, మమ్ములను సవరిస్తారని, నేను భావిస్తున్నాను. ఆనాడు సభా మర్యాదలు పాటించకుండా ప్రవర్తించిన శిశుపాలుని శ్రీకృష్ణుడు దండించిన విధంగా దండించకుండా మమ్ములను కాపాడుతారని, మీరు మాకు మార్గదర్శకులుగా నిలబడి మేము తెలుసుకొనే విధానమును అనుసరించి, మమ్ములను క్రమపద్ధతిలో నడిపిస్తారని ఆశిస్తూ, మీరు ఏకగ్రీవంగా ఎన్నికైనందుకు మేము అందరము మిమ్ములను అభినందిస్తున్నామని తెలియజేస్తూ విరమిస్తున్నాను.

*శ్రీ కె. లక్ష్మనరసింహారెడ్డి (వర్ధన్నపేట):—అధ్యక్షా, మీరు ఈసభకు అధ్యక్షులుగా ఏకగ్రీవముగా ఎన్నికైనందుకు నా హృదయపూర్వక ధన్యవాదాలు అర్పిస్తున్నాను. ఏవిషయమైనా సభలో చర్చకు వచ్చినప్పుడు దానికి majority ఉంటేనే నెగ్గుతుంది. మెజారిటీ అంటె, కొంతమందిని కూడగట్టుకొని ఒక మెజారిటీ చేస్తే అదే మెజారిటీ అనిపించుకొంటుంది. అది చెప్పనిదే నెగ్గుతుంది. నీళ్లను పాలుగా చేయదలచుకొన్నా పాలను నీళ్లుగా

చేయదలచుకొన్నా మెజారిటీ ఉంటే చేయవచ్చు. కాని పాలయొక్క గుణాన్ని, పాలయొక్క రంగును మార్చలేరు. కనుక, ఏవిషయములోనైనా దానిలోని న్యాయాన్ని గుర్తించి, న్యాయమువైపునే అందరి మనస్సును త్రిప్పి, న్యాయమువైపున మెజారిటీ కల్పిస్తారని ఆశిస్తూ విరమిస్తున్నాను.

*శ్రీ వి. సత్యనారాయణ (పెనుగొండ):—అధ్యక్షా, మీరు ఏకగ్రీవంగా ఎన్నికైనందుకు నా అభినందనలు. ఏదైనా ఒక రాజకీయ పార్టీకి నాయకుడుగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం సహజంగా ఉంటుంది. కాని అసెంబ్లీలో అనేక రాజకీయ పార్టీలు ఉండగా అనేకమంది స్వతంత్రులు ఉండగా, మీరు ఏకగ్రీవంగా ఎన్నుకోబడడం అది ఒక విశిష్టతను, గొప్పతనాన్ని తెలియజేస్తుందని నేను భావిస్తున్నాను. ప్రధానంగా ప్రతిపక్షసభ్యులైన మేము ఎన్నిక అవడంలో చాలా కష్ట నిష్టూరాలను ఎదుర్కొని రావలసివచ్చింది. ప్రతిపక్షసభ్యుడు ఎన్నికైతే, నియోజకవర్గములోని ప్రజల హక్కులు అసెంబ్లీలోగాని, ప్రభుత్వం ముందుగాని ఉంచి న్యాయాన్ని చేకూర్చడం ఎట్లు సాధ్యమవుతుంది, అది మేము జరగనివ్వము అని ఎన్నికలలో ప్రభుత్వ పక్షమువారు ప్రజానీకానికి చెప్పినప్పటికినీ, అనేక ఆర్థిక వొత్తిడిలు చేసినప్పటినీ, ప్రభుత్వ యంత్రాంగముయొక్క పలుకుబడిని అంతటిని ఎదుర్కొని, అన్ని అంతరాయములకు తట్టుకొని నియోజకవర్గముయొక్క ప్రజానీకము మమ్ములను పంపించారు. అందుచేత, ఆప్రజలయొక్క కోర్కెలు ప్రతిబింబించేటట్లుగా మేము ఇచ్చేటటువంటి ప్రశ్నలకుగాని, మెమొరాండాలకుగాని సరియైనటువంటి టైములో ప్రభుత్వ పక్షమునుంచి సమాధానము వచ్చేటట్లుగా మీరు చేస్తారని ఆశిస్తున్నాను. ఆవిధంగా మీరు చేయవలెనని ప్రార్థిస్తున్నాను. అధ్యక్షా, అసెంబ్లీలోనే కాకుండా, బయట ప్రజల కోర్కెలను ప్రతిబింబించడంలో ఉద్యమాలను నడపడంలో ప్రభుత్వంనుంచి వచ్చే చిక్కులనుంచి కూడా మమ్ములను రక్షిస్తారని మరొకసారి మనవిచేస్తూ సెలవుతీసుకొంటున్నాను.

* శ్రీ సి. బాలిరెడ్డి (పులివెందల):— అధ్యక్ష మహాశయా! నేను మిమ్ములను గురించి శ్లాఘించాలంటే, నాకు మీతో ఉన్నట్టి 30 సంవత్సరాల సంబంధాన్నిబట్టి, ఆత్మస్తుతి చేసుకొన్నట్లే అవుతుంది. అయితే మీరు యీ ఉన్నత స్థానాన్ని అలంకరించినందున, ఆ సంతోషాన్ని పట్టలేక రెండు మాటలు చెప్పాలనుకొంటున్నాను. మీరు ఈ సభకు అధ్యక్షులుగా ఉండి ఇక్కడ ఉన్నటువంటి ప్రతిపక్షాలనుగాని, అధికార పక్షాన్నిగాని, దక్షతతో నిర్వహిస్తారనే ధృఢ నమ్మకం నాకున్నది. దానికి ఒక్కటే కారణం ఉన్నది. మీరు రేనాడు గడ్డనుంచి వచ్చినారు. మీరు జిల్లాబోర్డుకు అధ్యక్షులుగా ఉన్నప్పుడు నల్లమలై కొండల నుంచి వచ్చిన పులులులాంటి వారిని కూడ మీరు అదుపులో పెట్టి నిర్వహించగలిగినారు. అన్నిటికంటే మించినది లౌకికజ్ఞానము— గౌ. ముఖ్య మంత్రిగారు చెప్పినట్లు, చట్టమే కాకుండ, దానికి మించినలౌకికజ్ఞానం ఉపయోగించి అందరినీ అదుపులో పెట్టగల శక్తి మీలో ఉన్నది. అందరికీ అవకాశం యివ్వగలరు. దక్షతతో శాసనసభా కార్యక్రమము నిర్వహించగల్గిన మీకు హృదయ పూర్వ వందనములు అర్పిస్తూ విరమిస్తున్నాను.

* శ్రీ డి. మురళీధరరెడ్డి (అలంపూర్):— అధ్యక్షా, మీరు ఏకగ్రీవంగా ఎన్నికైనందుకు నా అభినందనలు తెలియజేయుచున్నాను. "ఇంట గెలిచి రచ్చ గెలవాలి" అంటారు పెద్దలు. అదే విధంగా మీరు మీ నియోజకవర్గంలోని ప్రజలందరి ప్రేమకు పాత్రులై అక్కడినుంచి శాసనసభకు ఏకగ్రీవంగా ఎన్నుకోబడినారు. ఇక్కడకూడ అధ్యక్ష స్థానమునకు ఏకగ్రీవంగా ఎన్నుకోబడినారు. దానికి మీ సేవ, త్యాగం, కార్యదక్షత, న్యాయనిరతి కారణం. మీయొక్క నియోజకవర్గంలోవలెనే, ఇక్కడ కూడ పార్టీభేదం లేకుండగా. సభ్యులందరి ప్రేమకు పాత్రులై ఎన్నుకోబడినారు. ఈ శాసన సభా కార్యక్రమ నిర్వహణలో ప్రెసిడెంట్సు, రూలింగ్సు, మన రాష్ట్రంలోనే గాక యితరరాష్ట్రాలకు కూడ నిదర్శనంగా, మార్గదర్శకంగా ఉండేట్లు చేయాలని కోరుతూ, అట్టి శక్తి సామర్థ్యములు భవగవంతుడు మీకు ప్రసాదించాలని ప్రార్థిస్తూ అభినందనలు స్వీకరించాలని కోరుతున్నాను.

* *Sri P. Anthony Reddy* (*Ananthapur*) :— Mr. Speaker Sir, I congratulate you on your election as Speaker of this House unanimously. Having nearly 30 years' experience at the Kurnool Bar, I am sure you will be able to carry on the august duty with dignity and justice. I pray, God may give enough strength and wisdom to carry on the office of the Speakership and at the same time defend the rights of the members and carry on the work with great wisdom. Thank you, Sir.

* శ్రీ ఆర్. వి. వి. కృష్ణంరాజుబహదూర్ (తుని) :— అధ్యక్షా, తమరు ఈ శాసనసభ అధ్యక్ష స్థానానికి ఏకగ్రీవంగా ఎన్నికైనందుకు నేను నా హృదయ పూర్వక సంతోషాన్ని తెలియజేస్తున్నాను. ఇంతవరకు సోదర శాసనసభ్యులు చాల మంది తమ యొక్క విశేషాన్ని గురించి శక్తిసామర్థ్యాల గురించి ఎక్కువగా చెప్పియున్నారు. తమరు రాజకీయ జీవితములో ఎక్కువ ప్రజ్ఞ కలవారని, న్యాయశాస్త్ర పారంగతులని, అందువలన తమరిని యీ అధ్యక్ష స్థానానికి ఎన్నుకొనబడినారని చాల మంది చెప్పియున్నారు. దానిని నేను పునశ్చరణ చేయుట సముచితం కాదు. అయితే తమరు యిక్కడ అందరి హక్కులను జాగ్రత్తగా మెలకువతో కాపాడుతారని ఆశిస్తున్నాను. ఇక్కడ కాంగ్రెసుపార్టీవారు చాలమంది ఉన్నారు. కొందరు సభ్యులు చెబుతూ అనేక గ్రూపులుగా ఈ సభలో ఉన్నారని, ఇక్కడ జరిగే కార్యక్రమాలలో కొంత కాలమును పొడిగించి ఎక్కువ అవకాశం యివ్వాలని చెప్పారు, నిజమే. కాని ఏ పార్టీయొక్క సంఖ్యాబలాన్నిబట్టి ఆ పార్టీవారికి ఎక్కువకాలం యిస్తూండాలి. ఇంతకుముందు కూడ హెచ్చు మంది కాంగ్రెసు సభ్యులున్నప్పటికీ, అయిదు నిమిషాలు, మూడు నిమిషాలు, రెండు నిమిషాలు టైము యివ్వటంవల్ల మేము చెప్పవలసిన విషయాలన్నీ చెప్పటానికి అవకాశం లేకపోయింది. కనుక పార్టీ సంఖ్యాబలాన్ని పురస్కరించుకొని కాలాన్ని యివ్వటం సముచితమని మనవి చేస్తున్నాను. మాయొక్క అందరి మెంబర్సు తరఫున, ముఖ్యంగా తూర్పుగోదావరి జిల్లా శాసన సభ్యుల తరఫున, తమరు ఏకగ్రీవంగా ఎన్నికైనందుకు ధన్యవాదములు అర్పిస్తూ సెలవు తీసుకొంటున్నాను.

*శ్రీ పి. వి. చౌదరి (ధర్మవరం):—అధ్యక్షా, ఈ ఎన్నికలలో తమ నియోజక వర్గములోని అన్నిపార్టీలయొక్క, ప్రజలందరి అభిప్రాయన్ని చూరగొని పోటి లేకుండా ఎన్నికైనందుకు ప్రప్రథమంగా అభినందిస్తున్నాను. అంతేకాకుండ ఇక్కడ విభిన్న అభిప్రాయాలు కలిగిన పార్టీలు, వ్యక్తులు, ఉన్న నిండుసభకు ఏకగ్రీవంగా సభాధ్యక్షుడుగా ఎన్నికైనందుకు మరొకమారి హృదయపూర్వకంగా అభినందిస్తునాను. తమయొక్క నియోజక వర్గములోను, యీ సభలోను కూడ తమ ఎన్నిక ఏకగ్రీవంగా జరిగినదంటే తమయొక్క నిస్వార్థత, జిల్లాబోర్డు అధ్యక్షులుగా తాముచూపిన కార్యదక్షత గమనించి యీ ఏకగ్రీవమైన ఎన్నిక జరిగిందని చెప్పకతప్పదు. ఈ అయిదేండ్ల కాలములో తమయొక్క కార్యదీక్షా, పరిపాలనా దక్షతా ప్రదర్శించుటకు సర్వశక్తి సంపన్నుడైన సర్వేశ్వరుడు తమకు సదవకాశం కలిగించాలని ప్రార్థిస్తూ మరొకమారి తమరిని హృదయపూర్వకంగా అభినందిస్తున్నాను — జై హింద్!

*శ్రీ వి. శేషావతారం (నరసాపురం):—అధ్యక్షా, నేను ఆంధ్రప్రదేశ్ శాసన సభకు యిదితొలి వసంతంగా భావిస్తున్నాను. వసంత ఋతువు వస్తేనేగాని కోయకుంట్లనుండి కోయిల కమ్మని ఏకగ్రీవమైనటువంటి కోర్కెను ఆలాపన చేయదు. అదేవిధంగా ఆంధ్రశాసనసభ ఎన్నికలు జరిగినప్పుడే మిమ్ములను యీ సభకు ఏకగ్రీవంగా ఎన్నుకొని పంపించటం. అదేప్రకారంగా నేడుకూడ యీ ఆంధ్రప్రదేశ్ శాసన సభాపతిగా ఏకగ్రీవంగా సర్వపక్షాలు, సర్వసమ్మతంతో ఎన్నుకొనటం చాల అపూర్వమైన, అభినందించదగిన విషయంగా భావిస్తున్నాను. తమ యీ అధ్యక్షపదవి కాలంలో కూడ అన్నిపక్షాలవారు, యావన్మంది శాసన సభ్యులు ఒకే అభిప్రాయాన్ని కలిగియుండే సౌభాగ్యం కూడ మీకు కలగాలని కోరుకొంటున్నాను. మిమ్ము చూస్తే నిరాడంబరత గోచరిస్తుంది. మిమ్ము చూస్తే నిర్మోహమాట తనం ఉన్నట్లు గోచరిస్తుంది. మిమ్ముచూస్తే న్యాయవాద పారంగతులైనట్లుగాను, అందులో ఎవరైతే బాధితులుగా ఉన్నారో వారిపట్ల మీరు చూపేవాద పటిమగురించి కూడ మేము విన్నాము. ఆవిధంగా మీరు సర్వదక్షతలు, పరిపాలనానుభవము, కలిగియుండుటచేత పరిపాలన చేస్తున్న పార్టీయొక్క ఇబ్బందులనుకూడ మీరుగ్రహించ గలరు. మీరు లాయరుగా ఉన్నకారణం చేత బాధితులుగా ఉన్నవారియొక్క కష్టసుఖాలను గురించి ఎంత న్యాయం చేకూర్చవలసి యున్నదో గ్రహించగల సమర్థులు. అందుచేత అన్ని పక్షాలవారిని సమానంగా చూసుకునేబుద్ధి కుశలత మీకు వున్నదనే నమ్మకంతో సంపూర్ణసహకారం యిస్తాము. మాపట్ల మీరు ఆదరాభిమానాలతో, అడిగిన వారికి మాత్రమే బాధఉన్నదని అనుకోకుండ, అడగనివారు చాలమంది వుంటారని వారందరిపక్షం మీరు వహించాలని మిమ్ములను కోరూతూ, ప్రత్యేకంగా పశ్చిమ గోదావరి జిల్లాలోవుండే శాసన సభ్యులమంచరం యిక్కడ సమయంతీసుకో లేని కారణంచేత వారందరి తరపున మీకు ప్రత్యేక అభివందనలు అందజేసు కొంటున్నాను.

*శ్రీ వి. చిదానందం (బద్వేల్):— అధ్యక్షా, మీరు ఆంధ్రప్రదేశ్ శాసన సభాధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నికైనందుకు మీకు నా హృదయపూర్వకమైన

అభివందనలు తెలుపుతున్నాను. మీతో నాకు దాదాపు పది, పన్నెండు సంవత్సరములుగా సన్నిహిత పరిచయము వున్నది. మీరు సాహిత్యములో పట్టభద్రులై, న్యాయశాస్త్రంలో పట్టభద్రులై, మీ జిల్లాలో న్యాయవాదవృత్తిలో పేరుగడించి, జిల్లా బోర్డు అధ్యక్షులుగా ఉండి పరిపాలనారంగంలోకూడ మంచి పేరు ప్రతిష్ఠలు సంపాదించుకొన్నారు. అటువంటి మీరు శాసన సభాధ్యక్షులు కావటానికి అన్ని అర్హతలు కలిగివున్నారు. దేశసేవలో, ప్రజాసేవలో నిమగ్నులై, రాజకీయ రంగంలో మంచి అనుభవం గడించిన మీరు యీ పదవిని సక్రమంగా నిర్వహించ లేరని ఎవరూ అనజాలరు. 'అట్లా చేయవలెను. ఇట్లా చేయవలెను' అని చెప్పి, పెద్దలు అనేక విషయాలు మీకు ప్రబోధించినారు. "వినదగు నెవ్వరుచెప్పిన..." అను పద్యము ప్రకారము (మీరు) అందరు చెప్పు విషయములను విని, కల ఏదో, నిజమేదో తెలుసుకొని, నిజంవైపు మీరు మొగ్గు చూపవలసిందిగా కోరుతున్నాను. మీరు పోటీ లేకుండా శాసనసభకు ఎన్నికై వచ్చారు. ఇప్పుడుకూడ పోటీ లేకుండా, ఏకగ్రీవంగా సభాధ్యక్షుడుగా ఎన్నికైనారు. మీరు ఏ పార్టీ తరఫు నుండి వచ్చారో ఆ పార్టీని మరచిపోయి, అన్ని పార్టీలవారిని సమానముగా చూసి, న్యాయంగా, సవ్యంగా, నిష్పక్షపాతంగా సభాకార్యక్రమములను నిర్వహించవలయునని, ప్రభుత్వపక్షం ప్రతిపక్షం వాగ్వివాదాలకు దిగి తమ నిర్ణయాలను కోరినపుడు, తాము న్యాయమైన సవ్యమైన నిష్పక్షపాతమైన నిర్ణయాలు చేయాలని కోరుతున్నాము. నిజం తెలుసుకొని నిర్ణయాలు చేయుట మీ ప్రధాన కర్తవ్యము. మీరు యుక్తిగా, సమయస్ఫూర్తిగా, చతురతతో మాట్లాడి ఇతరులను మెప్పించగలరని నాకు తెలుసు. మీరు మర్యాదరామన్నవలె వ్యవహరించవలసిందిగా కోరుతున్నాను. మర్యాదరామన్న కథ మీరు వినే ఉంటారు. నిజము తెలుసుకోగలందులకు చేయవలసిన ప్రయత్నమంతా చేసి, సవ్యమైన తీర్పులు ఇచ్చి, సత్సాంప్రదాయములు మీరు ఏర్పాటుచేస్తారనే విశ్వాసం నాకు ఉంది.

గృహస్థుడు-గృహిణి అన్న పదములు మిక్కిలి వాడుకలో ఉన్నవి. స్త్రీలకు మనం పెత్తనం ఇవ్వలేదనేమాట అనుచితం. ఇంటిలో సర్వము ఆమెయే నిర్వహిస్తూ వచ్చింది. మన రాజ అస్థానములలో కవులు, కవయిత్రులు ఉండినారు. గాన కళావిశారదులుగా స్త్రీలుకూడ ఉండినారు. పార్లమెంట్‌లో కృపలానీగారు మన దేశంలో ఉన్నంత ఆడపెత్తనం ప్రపంచంలో మరెక్కడా లేదన్నారు. దానికి కారణం ఆయన భార్య ఆయనకు తెలియకుండా మంత్రి పదవి స్వీకరించటం- అని కూడ చెప్పినారు. ఇప్పట్లో తన భార్య ఎక్కడున్నది అని తెలుసుకోగలిగిన పురుషుడు అదృష్టవంతుడనికూడ ఆయన ఆ రోజు చెప్పినాడు. స్త్రీలు తమ హక్కులు కాపాడవలెను అని అంటే నాబోటి వృద్ధుల హక్కులు కూడ కాపాడవలెను అని నేను కూడ అంటాను. మా నారాయణరెడ్డిగారు యువకుల హక్కులు కాపాడవలెను అన్నారు. అందరి హక్కులు కాపాడవలసిన బాధ్యత మీపైన ఉన్నదని మీకు మనవిచేస్తున్నాను. మీరు సభాపతిగా ఎన్నికైనందుకు నా హృదయపూర్వకమైన అభివందనములు తిరిగి తెలుపుకొంటున్నాను.

*శ్రీ కె. సీతయ్యగుప్త (బేగంబజార్):-అధ్యక్షా, ఆంధ్రప్రదేశ్ శాసనసభకు అధ్యక్షుడుగా మీరు ఏకగ్రీవంగా ఎన్నుకోబడినందుకు మీకు హృదయపూర్వక ధన్యవాదాలు అర్పిస్తున్నాను. కాంగ్రెస్ పార్టీవారు మీరు స్పీకర్ కావటానికి ఏకగ్రీవంగా ఎన్నికచేశారు. అపోజిషన్ పార్టీలవారుకూడ మీరు దేశానికి ప్రజలకు చేసిన సేవను దృష్టిలో పెట్టుకొని తమ ఏకగ్రీవ ఎన్నికకు తోడ్పడ్డారు. మీ ఎదుట విశ్వాసం ఉంచి, ఏకగ్రీవంగా మిమ్ములను అధ్యక్షులను చేసినారు. మీరుకూడ కాంగ్రెస్ పార్టీ అని, ప్రతిపక్షం అని దృష్టిలో పెట్టుకోకుండా నిష్పక్షపాతంగా నిర్ణయాలు చేస్తారని ఆశిస్తున్నాను. పాలను నీరుగాను, నీటిని పాలుగాను డెమాక్రసీ చేయగలవని ఒక సభ్యులు చెప్పినారు. డెమాక్రసీ అంత గ్రుడ్డిది కాదు. ఈ ప్రజాతంత్రయుగంలో, ప్రజలు అన్ని విషయాలు తెలుసుకొన్నారు. కాబట్టి ఎటువంటి అనుమానాలకు తావులేకుండా, తాము నిష్పక్షపాతంగా కార్యక్రమాలు జరిపించి, న్యాయమైన తీర్పులు ఇవ్వగలరని ఆశిస్తూ, మీకు పునహ ధన్యవాదాలు అర్పిస్తూ సెలవు తీసుకొంటున్నాను.

**Sri T. Balakrishnaiah (Satyavedu)*:-Mr. Speaker Sir, I am extremely happy on this mellow occasion to congratulate you on your unanimous election as Speaker of this Assembly. As a Speaker, you know, Sir, very well, that you have to maintain neutrality and be impartial to all the members and to protect their rights and privileges. The members are also quite aware that they have got a reciprocal duty to co-operate with the Chair and carry out the functions of this House smoothly. So if both the Members, especially the Opposition Members co-operate with the Chair, the functions of this House will be carried on smoothly and there will be no friction, and everything will go on peacefully. I wish that everybody will co-operate with the Chair. At the same time, I have to say that the Speaker may encourage the members who have newly come to the Assembly, whenever they participate in the deliberations of this House. I also hope that the Speaker will make best use of his wide knowledge as a legislator and as a lawyer and may God bless him with wisdom and long life to discharge his duties ably and efficiently. Thank you, Sir.

*శ్రీ జి. గంగారెడ్డి (ముథోల్) :- అధ్యక్షా, మీరు సభాధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికైనందుకు మీకు నా ధన్యవాదాలు అర్పిస్తున్నాను. ప్రజాతంత్ర ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మీరు మూడవ సభాపతిగా ఎన్నికైనందుకు మరొకసారి మీకు ధన్యవాదాలు తెలుపుతున్నాను. ప్రజల భాషలో ప్రభుత్వ పరిపాలన జరగవలయుననే ఉద్దేశ్యంతో, భాషారాష్ట్రాలను మనదేశంలో ఏర్పాటు చేయటం జరిగింది. ఆంధ్రప్రదేశ్ కు మొదటి శాసనసభాపతి అయిన శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావుగారు తెలుగులో పరిపాలన, శాసనసభా కార్యక్రమాలు సాగించటానికి ఎంతో ప్రయత్నం చేశారు. ఇక్కడ జరిగే కార్యకలాపాలు అన్నీ ప్రతి సభ్యునికి తెలిసేటట్లుగా చూడవలసిన బాధ్యత తమపై ఉన్నది. మా అదిలాబాద్ జిల్లా వెనుకబడిన ప్రాంతం. అది చదువు సంధ్యలలో చాలా వెనుకబడిన ప్రాంతం అవటంచేత, తెలుగుభాషతప్ప, వేరే భాష రానటువంటి శాసనసభ్యులు ఆ ప్రాంతంవారు ఉండవచ్చును. కాబట్టి తెలుగులోనే ఇక్కడ అన్ని వ్యవహారాలు జరిపించి, ప్రతి శాసనసభ్యుని హక్కులకు సరైన రక్షణ

కల్పించాలని కోరుతున్నాను. ఇది ఆంధ్రప్రదేశ్ రాష్ట్రము కాబట్టి, మన రాష్ట్రములో తెలుగులో పరిపాలనా వ్యవహారాలు జరిపించాలని కోరుతూ, అది వెంటనే అమలులోకి వస్తుందని నమ్ముతూ ఇంతటితో విరమిస్తున్నాను.

*శ్రీ పేట బాపయ్య (తిరువూరు):-అధ్యక్షా, తాము ఆంధ్రప్రదేశ్ శాసనసభకు ఏకగ్రీవముగా అధ్యక్షులుగా ఎన్నుకోబడినందుకు ప్రథమముగా నా హృదయ పూర్వకమైన ధన్యవాదములను అర్పించుచున్నాను. మీరు పెద్ద రాబడి కలిగిన ప్రముఖ న్యాయవాదులను విషయము ఆంధ్రదేశమునకు తెలియును. ఈనాడు యీ సభలో తాము అధ్యక్షస్థానమునకు ఒప్పుకుంటూ ఆర్థికముగా తాము కొంత త్యాగము చేయుచున్నారు. అంతేగాక, స్వాతంత్ర్య పోరాటములోగూడ తాము ఎంతో త్యాగముచేసి జైలుకు వెళ్లినారు. ఈసారి ప్రతిపక్షము చాలా బలముగా నున్నది. ప్రతిపక్షమునుండిగూడ అధ్యక్షస్థానమునకు పోటీ వుండ వచ్చునని అనుకొనడముగూడ జరిగినది. కాని తాము ఎప్పుడయితే అధ్యక్ష స్థానమునకు ఏకగ్రీవముగా ఎన్నుకొనబడినారను విషయము తెలిసినదో అప్పుడే వారు, తమ నిష్పక్షపాతమైన వైఖరిని, దేశభక్తిని మననం చేసుకుని పోటీ ఏమీ లేకుండ చేసినారు. తాము ప్రతిపక్షమును, ప్రభుత్వపక్షమును సమానముగా ఆదరించెదరని, సభ్యులయొక్క హక్కులను తప్పక కాపాడెదరని నాకు నమ్మక మున్నది. తమకు మరొకసారి నా హృదయపూర్వకమైన అభినందనలు తెలియ జేయుచూ సెలవు తీసుకుంటున్నాను.

श्रीनागनाथराव (जोक्कल):—अध्यक्ष महोदय । आपको सर्वसम्मति से इस सभा का अध्यक्ष चुन लिया गया है । यह आपके प्रति विश्वास का प्रतीक है । परमपिता परमात्मा आपको यश प्रदान करे, यही मैं परमात्मा से प्रार्थना करता हूं ।

* శ్రీ వి. వెంకటకృష్ణా రెడ్డి (నంది కొట్కూరు) :—అధ్యక్షా, మీతో నాకు చిరకాలముగా పరిచయము వున్నది. మిత్రులు అనేకమంది తమయొక్క కీర్తిని, ఘనతను గూర్చి చెప్పివున్నారు. ముఖ్యముగా మన జిల్లాకు చాలా గౌరవము దక్కిందని నేను సంతోషపడు తున్నాను. గత ముప్పది సంవత్సరములుగా తాము రాజకీయంగాను, యితరత్రా దేశమునకు చేసిన సేవను దేవుడు గమనించి తమకు యీనాడు యీపదవి యిచ్చినట్లుగా మేము భావిస్తున్నాము. తాము ఏకగ్రీవముగా ఎన్నుకొనబడి నందుకు మరొకసారి నా హృదయ పూర్వకమైన అభినందనలు తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

*Mr. Speaker* : Hon. Leader of the House, Hon. Leaders of the Opposition Parties and Hon. Members of the House :

You will all kindly pardon me if I address you in a foreign language and not in our own mother tongue. I would certainly try to forget English language as far as possible during the course of the debates in this House and try to carry on in Telugu itself. But, for the time being, I am not prepared to speak in Telugu, and, with your permission, I proceed to speak in English.

Various hon. members of this House have spoken various things, complimenting me in a number of ways. I do not know how far I deserve these compliments. It is true that in my own humble way I did service to our country, and I will continue to do so in future also. However, whether I deserve these compliments or not, I will certainly strive hard to enhance the reputation of this House and keep up the dignity of this House and try to fulfil the expectations expressed by various hon. members.

It is true that on occupying this Chair I cease to be a member of the party to which I have the great privilege of belonging. But I assure you all that I will not forsake the cardinal principles for which that party stands, namely, truth and justice. I will try, so long as I occupy this Chair, to uphold all those principles. The role I have undertaken is a very responsible and onerous one, I realise. I do not know how far I will be able to acquit myself so as to enhance the reputation of this House. But if all the hon. members of this House extend to me their hearty co-operation and good will, I am confident that I will be able to discharge my duties successfully and efficiently.

The various predecessors who occupied this Chair were really eminent men, capable men. They had set up very good traditions; and, for my part, I will certainly keep up all those traditions and, if possible, improve on them and try also to establish new traditions for future generations to follow.

Here I will be failing in my duty if I do not refer to the services rendered by the late Sri A. Kaleswara Rao who was my immediate predecessor. As you all know, he was a great and good man, with a cool head and a warm and large heart. He was one of the architects of this State and the first to occupy this Chair after the State of Andhra Pradesh was formed. He was a very good scholar in Telugu and an eminent lawyer during the days when he practised at the Bar, who could unravel any intricate points with clarity of thought. He had a noble bearing of his own. At times, by his witty statements he would make everybody laugh in the House; and, as most of you who were members of the previous Assembly were aware, he would wind up a heated and stormy debate with a cript statement and with a loud and hearty laughter,—a laughter which opened his lips as also his heart. There was not a single unpleasant occasion as far as I know; and I must say that he had discharged his duties very conscientiously and very efficiently. He had the good fortune to have the hearty co-operation and good will of all the hon. Members of the House. It is very unfortunate that this venerable old gentleman passed away. It is certainly a great loss to us; but one consolation is that he died full of honours and glory.

I would only appeal to you to extend to me the same kind and hearty co-operation and good will and make my task less difficult in discharging my duties.

So far as the composition of this House is concerned, it is not much different from that of the previous one except that the number of the ruling party has gone down and the number of the Opposition Parties has gone up. With the addition in the Opposition parties, not only they are vying in strength, but I must observe that they have also gone up in quality,

particularly with the addition of Tarimela and Tenneti—pleas excuse me if I do not mention their names. As I look round from one side to another of the House, I find a number of young men with bright and blooming faces with sprinkle of a few old and experienced people also. Only let me hope that these young men will not prove to be very boisterous and uncontrollable.

So far as the Congress Party is concerned. with an eminent and stalwart statesman and able administrator Sri Sanjiva Reddy as its leader who contributed not a little for the development of the State, I am sure the Congress Party will effectively face and tackle the Opposition and make headway for allround improvement of the State. I expect very lively and interesting debates in this house in future. I hate dullness and monotony in any form anywhere. I expect every hon. Member of this House to be alret and put life and spirit in the debates and dilebera:ions of this House, for, otherwise, the proceedings would be very dull and drab. I expect to witness scenes such as those between Lord Sri Krishna and the Hero Arjuna in Gayopakhyanam. I know that often Sri Sundarayya, an experienced and able debator and parliamentarian, will raise many interesting points for decision, and in his own inimitable cool, calculated and inoffensive way, try to convince us. He is a gentleman, who is perhaps doing more for his party than any body else So far as Mr. T. Viswanatham is concerned, he is a leader follower, a giant who needs no followers to fight his battle. Perhaps, in my opinion, it is better to fight single-handed than fight with an indisciplined army So far as the Swatantra party is concerned Sri Latchanna, the leader of the party, is a very capable and experienced politician and debator. The members of this party attach great importance to moral values and in the performance of Dharma. I am sure they will acquit themselves very honourably and successfully. So far as the Independent members are concerned, they will kindly excuse me if I observe that I consider them as an assortment of odd elements and it would be better if they can so fuse themselves together as to form a compact and well-knit group. So far as Vavilala is concerned, I do not know at present to which party he belongs, but I know that with his fund of information and knowledge he will not certainly give me any respite, and give me and also the Ruling party any amount of trouble; but I consider him not only as a valuable asset to this House but to any House that he may be asked to be present. Many hon. Members are strangers to me and I am also a stranger to many of them. But let us all try to acquaint ourselves with one another, and more than that, let us try to understand each other, for I consider that the root cause for the many calamities in this world has been the failure to understand each other.

I should certainly be polite and courteous to every hon. Member of this House and try to earn their goodwill and esteem; but at the same time I must tell you that I will be firm and stern in discharging my duties. All the hon. members will certainly have freedom of speech consistent with the code of conduct and discipline. It would be better for them so far as freedom of action is concerned, to restrict it to the minimum extent possible. I should certainly very zealously and scrupulously try to safeguard the rights and privileges of the hon. Members.

So far as hon. Lady Members are concerned, I will be failing in my duty if I do not say a few words about them. They, by their presence, not only add to the beauty and colour and dignity of the House, but I

am sure that by their wise counsels and their practical suggestions they would contribute towards the development of the State. I will certainly be very chivalrous to them and I expect other hon. Members of the House to be chivalrous to them. I for my part would try to discover and recognise worth wherever it is;—not only discover it but value it, and see that it shines. There is nobody here who is not inspired by zeal to contribute something towards the development of this State I would only appeal to all the hon. Members to so conduct themselves as to enhance the prestige and dignity of this House.

Let those who watch the proceedings of this House go away with the impression that the proceedings of the House are carried on in a high and dignified manner. It shall give me supreme satisfaction, if, at the end of the term, we go away with the feeling that every one of us has discharged his duties honestly and sincerely. I appeal to every hon. member to act his part well and add to the glory and dignity and reputation of the House.

Various hon. Members of this House have put forward various suggestions. I will certainly bear them in mind and try to see that justice is done. I will be fair and just in all my dealings with the hon. Members of this House.

Thank you all, gentlemen.

BUSINESS OF THE HOUSE.

*Mr. Speaker*—I have to inform the hon. Members that we meet again at 8.30 a.m. day after tomorrow (22nd March 1962) as tomorrow (21st) happens to be a holiday on account of Holi.

Hon. Members may be aware that the Governor's address is scheduled at 4.00 p.m. to day in the Jubilee Hall. I request all the hon. Members to attend the function.

Thank you very much.

The House then adjourned to meet again at Half Past Eight of the Clock on Thursday, the 22nd March, 1962.

| (1) | | (2) |
|---|---|---|
| 15 | Sri B.V. Gurumurthy | Secunderabad Contonement. |
| 16 | Sri P. Sundarayya | Gannavaram |
| 17 | Sri T. Viswanatham | Madugula |
| 18 | Sri K. Chandramouli | Vemur |
| 19 | Sri K. Obul Reddy | Markapur |
| 20 | Smt. Keval Ananda Devi | Medak |
| 21 | Smt. Kumidini Devi | Wanaparthi |
| 22 | Smt. Arutla Kamala Devi | Alair |
| 23 | Smt. Bandi Lakshminarayanamma | Brahmanaterla |
| 24 | Smt. Roda H.P. Mistry | Jubilee Hills |
| 25 | Smt. B. Rukmini Devi | Madakasira |
| 26 | Smt. Sumitra Devi | Hyderabad East. |
| 27 | Sri Adinarayana Reddy, V.K. | Gooty |
| 28 | Sri Anthony Reddy, P. | Anantapur |
| 29 | Sri Appala Naidu, Sunkara | Golugonda |
| 30 | Sri Ayyapu Reddy, E. | Midtur |
| 31 | Sri Baburao, Karatam | Polavaram |
| 32 | Sri Bagareddy, M | Zahirabad |
| 33 | Sri Balakrishnaiah, Tamburu | Satyavedu |
| 34 | Sri Balarami Reddy, Eudula | Giddalur |
| 35 | Sri Bali Reddy, Chavva | Pulivendla |
| 36 | Sri Bapanayya, Guntur | Nidumolu |
| 37 | Sri Bapayya, Peta | Tiruvur |
| 38 | Sri Bapineedu, Alluri | Kovvur |
| 39 | Sri Basappa, Ellori | Madoor |
| 40 | Sri Bayapa Reddy, B. V. | Gorantla |
| 41 | Sri Bhaskara Rao, Dantu | Kakinada |
| 42 | Sri Bhavanna Rao | Pithapuram |
| 43 | Sri Bhim Rao | Asifabad |
| 44 | Sri Butchayya, Kangala | Burgampad |
| 45 | Sri Chanchaiah, Tavanam | Santhanuthalapadu |
| 46 | Sri Chenchu Rama Naidu, Nalamothu | Kandukur |
| 47 | Sri Chendra Deo, Kirti | Ichapuram |
| 48 | Sri Chidanandam, Vaddemani | Badvel |
| 49 | Sri China Appalanaidu, Salapu | Parvada |
| 50 | Sri China Krishna Reddy, T. | Miryalguda |
| 51 | Sri China Venkanna, Gurram | Urvakonda |
| 52 | Sri Chinnapa Reddy, Lakka | Rayadrug |
| 53 | Sri Damodara Reddy | Shadnagar |

| (1) | | (2) |
|---|---|---|
| 54 | Sri Dasaratharama Reddy, Rebala | Kovur |
| 55 | Sri Dasavatharam, Allu | Boddam |
| 56 | Sri Datla, S. R. | Attili |
| 57 | Sri Darmabhiksham, Bommagani | Nalgonda |
| 58 | Sri Dharmanaidu, Gujjala | Srungavarapukota |
| 59 | Sri Dharma Rao, Makunooru | Jagtial |
| 60 | Sri Ganeswara Rao, Nayinala | Nagaram |
| 61 | Sri Ganga Reddy, Gopidi | Mudhole |
| 62 | Sri Ganji Setti, Chikile | Allavaram |
| 63 | Sri Gopalakrishnayya, Vavilala | Sattenapalle |
| 64 | Sri Gopala Raju, Dommaraju | Nagari |
| 65 | Sri Gopalu Naik, E. | Kadiri |
| 66 | Sri Govinda Rao, Koduganti | Anakapalli |
| 67 | Sri Gunnayya, Pothula | Kothuru |
| 68 | Sri Gurunatha Reddy, Kondaveti | Chinnakondur |
| 69 | Sri Guruswamireddi, Kotapati | Kanigiri |
| 70 | Sri Hanumaiah, Chebrolu | Guntur II |
| 71 | Sri Harischandra Prasad, Mullapudi | Tanuku |
| 72 | Sri Hariyappadu Reddi, Ballada | Shermuhammadpuram |
| 73 | Sri Hashim, M. M. | Asafnagar |
| 74 | Sri Janakiram, Bandari | Nerella |
| 75 | Sri Jayaraju, Sitri | Allagadda |
| 76 | Sri Kamayya, Ganti | Tallarevu |
| 77 | Sri Kesavanayakulu, Mudavathu | Macherla |
| 78 | Sri Keshavulu | Jadcherla |
| 79 | Sri Khwaja Moinuddin | Dommat |
| 80 | Sri Kishan Reddy, Allireddy | Karimnagar |
| 81 | Sri Kondiah, Gangachina | Nellore |
| 82 | Sri Kondala Rao, Depuru | Chintapalli |
| 83 | Sri Koteswara Rao, Panguluri | Peddakakani |
| 84 | Sri Krishnaiah, Musinepalli | Mulug |
| 85 | Sri Krishnamraju, V. V. | Tuni |
| 86 | Sri Krishna Ram Bhupal | Gadwal |
| 87 | Sri Krishna Rao, Alluri | Tadepalligudem |
| 88 | Sri Krishnaiah, Allam | Venkatagiri |
| 89 | Sri Krishnamurthi Naidu, Vasireddi | Balijipeta |
| 90 | Sri Kulasekhara Reddi, C. | Tadpatri |
| 91 | Sri Lakshmana Rao, Pedasingu | Bandar |
| 92 | Sri Lakshma Reddy, Lankireddi | Duggirala |
| 93 | Sri Lakshmikantha Rao, Bopparaju | Indurthi |
| 94 | Sri Lakshmikantha Reddy | Alur |

| | (1) | (2) |
|---|---|---|
| 95 | Sri Lakshmi Narsimha Sanyasi Raju .. | Salur |
| 96 | Sri Lakshminarayana Chowdary, Jagarlamudi | Chirala |
| 97 | Sri Lakshmi Narasimha Reddy, Kundur | Wardhannapet |
| 98 | Sri Lakshmunaidu, Tentu .. .. | Bobbili |
| 99 | Sri Latchapatrudu, Ruthuala .. | Narasipatnam |
| 100 | Sri Madhav Reddy, C. .. .. | Boath |
| 101 | Sri Mahalakshmi, Gaddem .. .. | Razole |
| 102 | Sri Mahendranath, P. .. .. | Nagarkurnool |
| 103 | Sri Malchooru, Uppala .. .. | Suryapet |
| 104 | Sri Malla Reddy .. .. .. | Sultanabad |
| 105 | Sri Mallikarjuna Rao, Gandi .. .. | Chillemcherla |
| 106 | Sri Mallikharjuna, Chodi .. .. | Yellavaram |
| 107 | Sri Marareddi, Kondur .. .. | Rajampet |
| 108 | Sri Mohammed Ismail .. .. | Samalkot |
| 109 | Sri Mohammed Kamaluddin Ahmed .. | Cherial |
| 110 | Sri Munuswamy, Merlapaka .. | Gudur |
| 111 | Sri Muralidhar Reddy, D. .. .. | Alampur |
| 112 | Sri Murti Raju, Ch. S. R. Ch. V. P. .. | Pentapadu |
| 113 | Sri Mutyala Rao, Vaddi .. .. | Jaggampeta |
| 114 | Sri Nadamuni Reddy, Reddivari .. | Tirupathi |
| 115 | Sri Nagabhushana Rao, Bhandaru .. | Warangal |
| 116 | Sri Nagaiah, Kanapanthi .. .. | Guntur-I |
| 117 | Sri Naganna, K. .. .. .. | Achampeta |
| 118 | Sri Nagireddy, Tarimela .. .. | Putloor |
| 119 | Sri Naganatha Rao .. .. | Jukkal |
| 120 | Sri Naidu, C. D. .. .. .. | Chittoor |
| 121 | Sri Nanjappa, Kusini .. ... | Palmaner |
| 122 | Sri Narasappa, Hindi .. .. | Kalyandrug |
| 123 | Sri Narasappa, K. B. .. .. | Pattikonda |
| 124 | Sri Narasa Reddy, P. .. .. | Nirmal |
| 125 | Sri Narasimha Reddy, Thathireddi .. | Jammalamadugu |
| 126 | Sri Narayana, K. S. .. .. | Secunderabad |
| 127 | Sri Narayana Reddy, Anugu .. | Buggaram |
| 128 | Sri Narayana Reddy, C. K. .. .. | Pileru |
| 129 | Sri Narayana Reddy, K. V. .. | Kamalapur |
| 130 | Sri Narayana Reddy, Palakolanu .. | Mydukur |
| 131 | Sri Narayana Reddy, P. .. | Vadamalpet |
| 132 | Sri Narayanaswamy, Katuri .. | Podili |
| 133 | Sri Narsimha Ramiah, Rauthu .. | Parkhal |

| (1) | | (2) |
|---|---|---|
| 134 | Sri Narsimha Rao, K. L. | Yellandu |
| 135 | Sri Narsing Rao, Juvvadi | Sircilla |
| 136 | Sri Narsi Reddy | Penukonda |
| 137 | Sri Pamideswara Rao, P. | Malleswaram |
| 138 | Sri Panasaramanna, Palacherla | Anaparthi |
| 139 | Sri Papi Reddy, Y. | Na'lamada |
| 140 | Sri Parvatha Reddy, Palla | Peddavoora |
| 141 | Sri Pattabhi Reddy, C. N. | Vepanjeri |
| 142 | Sri Peddaiah, Yelmineti | Devarkonda |
| 143 | Sri Penchalaiah, N. | Kodur |
| 144 | Sri Penchalaiah, Yelampolli | Kavali |
| 145 | Sri Pitchaiah, Mande | Payakaraopeta |
| 146 | Sri Pithambara Rao, G. V. | Luxettipeta |
| 147 | Sri Potharaju, Tammina | Vijayawada-North |
| 148 | Sri Prasada Rao, Nallamala | Khammam |
| 149 | Sri Pushpasenam Vurep Mohan Rao, Nellutla. | Ghanpur |
| 150 | Sri Punnaiah, Kotapalli | Ponduru |
| 151 | Sri Rajamallu, Kodati | Chinnur |
| 152 | Sri Rajanarasimha, C. | Sadasivpet |
| 153 | Sri Rajaram, Butti | Peddapalli |
| 154 | Sri Raja Ram, G. | Balkonda |
| 155 | Sri Ramachandra Rao, V. | Medchal |
| 156 | Sri Ramachander Rao, Deshpande | Narayankhed |
| 157 | Sri Ramachandra Reddy, Arutla. | Bhongir |
| 158 | Sri Ramachandra Reddy, K. | Ramannapet |
| 159 | Sri Ramachander Rao, Kalyani | Makthal |
| 160 | Sri Ramadeva Reddy, M. | Pargi |
| 161 | Sri Ramagopal Reddy, M. | Mydaram |
| 162 | Sri Ramaiah Chowdary, Chapalamadugu. | Narasaraopet |
| 163 | Sri Ramaiah Chowdary, Kovi | Nandipad |
| 164 | Sri Ramakotaiah, Chennupati | Kankipadu |
| 165 | Sri Ramakrishna Reddy, K. | Hindupur |
| 166 | Sri Ramalingam, Goka | Jangaon |
| 167 | Sri Ramamohana Rao, Motaparthi | Dendulur |
| 168 | Sri Ram Reddy, M. | Mahabubnagar |
| 169 | Sri Rama Rao, Ganji | Gudivada |
| 170 | Sri Rama Rao, V. | Chevella |
| 171 | Sri Ramaswamy, Arige | Vicarabad |
| 172 | Sri Ramaswamy Reddy, Ganapa. | Peddakurapadu |

| (1) | | (2) |
|---|---|---|
| 173 | Sri Ramaswamy Reddy, Varanasi .. | Punganur |
| 174 | Sri Ramadev, B. .. | High Court |
| 175 | Sri Ramulu, Bandari .. | Choppandi |
| 176 | Sri Ramulu, Gadipalli .. | Huzurabad |
| 177 | Sri Rangadas, K. .. | Kollapur |
| 178 | Sri Ranganayakulu, Paitbandla .. | Addanki |
| 179 | Sri Ranga Reddy, Anireddy .. | Nagaram |
| 180 | Sri Rangaraju, Gokaraju, .. | Undi |
| 181 | Sri Ranga Reddy, T. .. | Armoor |
| 182 | Sri Rasheed. M. A. .. | Yakutpura |
| 183 | Sri Rukma Reddy .. | Kodangal |
| 184 | Sri Saidiah, Gajwel .. | Gajwel |
| 185 | Sri Sangamnaidu, Palavalasa .. | Vunkuru |
| 186 | Sri Sanjeeva Reddy, Anam .. | Atmakur |
| 187 | Sri Sanjeeva Reddy, G. .. | Sirpur |
| 188 | Sri Santhayya, Kathula .. | Palair |
| 189 | Sri Sanyasi Appala Naidu, Kotla .. | Cheepurpalli |
| 190 | Sri Sanyasi Naidu, Tadi .. | Gajapathinagaram |
| 191 | Sri Sanyasi Naidu, Veesam .. | Elamanchili |
| 192 | Sri Sarma, T. K. R. .. | Kurnool |
| 193 | Sri Sarveswara Rao, Attuluri .. | Eluru |
| 194 | Sri Satyanarayana, Ilapakurthi .. | Chodavaram |
| 195 | Sri Satyanarayana, Koratala .. | Repalli |
| 196 | Sri Satyanarayana Murthy, Addepalli | Palakole |
| 197 | Sri Satyanarayana, Parsa .. | Palvancha |
| 198 | Sri Satyanarayana Raju .. .. | Kosigi |
| 199 | Sri Satyanarayanarao, Nandivada .. | Ramachandrapuram |
| 200 | Sri Satyanarayana, Ronanki .. | Tekkali |
| 201 | Sri Seethaiah Gupta, K. .. .. | Begum Bazaar |
| 202 | Sri Seetharamiah, Dodda .. .. | Madanapalle |
| 203 | Sri Seshaiah, Pullaguri .. .. | Cuddapah |
| 204 | Sri Seshavatharam, Parakala .. | Narsapur |
| 205 | Sri Siddiahnaidu, Pasupuleti .. | Sulurpet |
| 206 | Sri Singaiah, Sudanagunta .. | Ammanabrolu |
| 207 | Sri Singaraiah, Patra .. .. | Yerpedu |
| 208 | Sri Sitarama Reddy. H. .. .. | Adoni |
| 209 | Sri Som Bhopal .. .. | Atmakur |
| 210 | Sri Someswara Rao .. .. | Siddipet |
| 211 | Sri Sreeramamurthy, Kancherla .. | Kanithi |
| 212 | Sri Sreenivasa Reddy .. .. | Banaswada |

| (1) | | (2) |
|---|---|---|
| 213 | Sri Sri Krishna, Vemulapalli .. | Mangalagiri |
| 214 | Sri Srinivasa Reddy, Nandyala .. | Nakrekal |
| 215 | Sri Sriramamurthy, Bhattam .. | Vizianagaram |
| 216 | Sri Subbaiah, Poola .. .. | Yerragondapalem |
| 217 | Sri Subba Rao, Bathina .. .. | Burugupudi |
| 218 | Sri Subba Rao, Evuru .. .. | Kuchinapudi |
| 219 | Sri Subba Reddy, B. V. .. .. | Koilkuntla |
| 220 | Sri Subba Reddy, Mallu .. .. | Nandyal |
| 221 | Sri Sultan Salahuddin, Owaisi .. | Pathergatti |
| 222 | Sri Suri Dhora, Dippala .. .. | Pachipenta |
| 223 | Sri Suryanarayana, Gantlana .. | Ramathirtham |
| 224 | Sri Suryanarayana, Kudupudi .. | Ramathirtham |
| 225 | Sri Suryanarayana Naidu, Komburu | Amalapuram |
| 226 | Sri Syamasundara Rao, Padala .. | Achanta |
| 227 | Sri Thavitiah, Andhavarapu .. | Srikakulam |
| 228 | Sri Thirupathi Rao, Remallu .. | Karapa |
| 229 | Sri Vajravelu Chetty, A. P. .. | Kuppam |
| 230 | Sri Vasudev Krishnaji Naik .. | Sultan Bazar |
| 231 | Sri Vasudevarao, Akkiraju .. | Huzurnagar |
| 232 | Sri Vasudeva Reddy, Chada .. | Hasanparthi |
| 233 | Sri Veerabhadra Gowd, Y. C. .. | Yemiganur |
| 234 | Sri Veerabhadra Rao, Pothula .. | Rajahmundry |
| 235 | Sri Veeranna, Kandru .. | Korukonda |
| 236 | Sri Veeraraghavarao, Mudragada .. | Prathipadu |
| 237 | Sri Veeraraghavulu, Taneti .. | Gopalapuram |
| 238 | Sri Vemayya, Swarna ... | Butchireddipalem |
| 239 | Sri Vengala Rao, Jalagam .. | Vemsoor |
| 240 | Sri Venkata Krishna Reddy, Pulyala | Nandikotkur |
| 241 | Sri Venkatalakshminarayana, Bollineni. | Ongole |
| 242 | Sri Venkata Ramaiah, Nachu .. | Bhimavaram |
| 243 | Sri Venkataramana Reddy, Dirisala | Darsi |
| 244 | Sri Venkatarao, Nannapaneni .. | Ponnur |
| 245 | Sri Venkata Rao, Palla .. .. | Cheyyeru |
| 246 | Sri Venkataratnam, Kakani .. | Vuyyur |
| 247 | Sri Venkat Reddy .. .. | Kalwakurthi |
| 248 | Sri Venkata Reddy, Puli .. .. | Udayagiri |
| 249 | Sri Venkata Reddy, Vaddamani .. | Kamalapuram |
| 250 | Sri Venkatasiviah, Pulupula .. | Vinukonda |
| 251 | Sri Venkataswami, Naraharisetti .. | Paruchuru |

| | (1) | (2) |
|---|---|---|
| 252 | Sri Venkateswara Chowdary, P. .. | Dharmavaram |
| 253 | Sri Venkateswarlu, Kotha .. | Gurazala |
| 254 | Sri Venkateswarlu, Nooti .. .. | Martur |
| 255 | Sri Venkateswarlu, Galeti .. .. | Jaggayyapet |
| 256 | Sri Venkateswarlu, Pillalamarri .. | Nangidama |
| 257 | Sri Venkateswara Rao, Arshanapalli | Narasampet |
| 258 | Sri Venkateswararao, Kommineni .. | Bapatla |
| 259 | Sri Venkata Surya Subba Raju, Manthena. | Kothapeta |
| 260 | Sri Venkayya, Duggineni .. .. | Madhira |
| 261 | Sri Venkureddy, Vemareddy .. | Sarrepalli |
| 262 | Sri Vijaya Ranga Rao .. .. | Metpalli |
| 263 | Sri Viswanatha Reddy, Galiveti .. | Lakkireddipalli |
| 264 | Sri Visweswara Rao, Vellanki .. | Mylavaram |
| 265 | Sri Vithal Rao .. .. | Adilabad |
| 266 | Sri Vithal Reddy .. .. | Narsapur |
| 267 | Sri Yerramuni Reddy, Panyam .. | Proddatur |
| 268 | Sri Yesupadam, Revulagadda .. | Chintalapudi |

*Mr. Temporary Speaker*:—Those hon. Members who were not in the House when their names were read out, I request them to go up to the Secretary now, if they are present in the House.

THE FOLLOWING MEMBERS WERE THEN SWORN IN.

| *Name of the hon. Member.* (1) | *Constituency.* (2) |
|---|---|
| Sri Gouthu Latchanna .. .. | Sompeta |
| Sri Bandari Ramulu .. .. | Choppadandi |
| Sri S.B.P. Pattabhi Rama Rao .. | Pamarru |
| Sri Kirti Chendra Deo .. .. | Ichapuram |
| Sri T. Anjaiah .. .. | Musheerabad |
| Srimathi S.L. Devi .. .. | Andole |
| Sri Boppana Hanumantha Rao .. | Mudinepalli |
| Sri Pantham Padmanabham .. | Peddapuram |
| Sri P. Rajagopala Naidu .. .. | Tavanampalle |
| Sri Kadapa Narasimha Reddy .. | Thamballapalle |
| Sri N. Amaranadha Reddy .. | Vayalpad |
| Sri Harinarayan .. .. | Nizamabad |

*Mr. Temporary Speaker*.—I take it that all hon. Members present in the House have made and subcribed the oath or affirmation. If there are

any members who have not made and subscribed the oath or affirmation to-day, they may do so tomorrow before the election of the Speaker is proceeded with.

## BUSINESS OF THE HOUSE

*Mr. Temporary Speaker*—At the request of the Leader of the House, the Leader of the Opposition and Sri P. Rajagopala Naidu to convene a meeting this after-noon to express our deep-felt sorrow and condolences to late Sri A. Kaleswara Rao, I fix 4-00 P.M. this evening when we shall meet here and convey our heart-felt condolences at the demise of Sri A. Kaleswara Rao.

10–35 A.M. The House now stands adjourned till 4-00 P.M.

The House then adjourned to meet again at 4 P. M.

(The House reassembled after Lunch at Four of the Clock)

*(Mr. Temporary Speaker in the Chair)*

## CONDOLENCE MOTION

*re : Demise of Sri A. Kaleswara Rao, M. L. A; former Speaker of the Andhra Pradesh Legislative Assembly.*

*Mr. Temporary Speaker*:—I would request the hon. Leader of the House to move the Condolence Motion.

**The Chief Minister (Sri N. Sanjiva Reddy)*:—Sir, I beg to move the following Motion:

"That this House places on record its deep sense of sorrow at the demise of Sri A. Kaleswara Rao, former Speaker, Andhra Pradesh Legislative Assembly, and conveys its deep sense of sympathy to the members of the bereaved family."

*Mr. Temporary Speaker*:—Motion moved.

శ్రీ యన్. సంజీవరెడ్డి:—అధ్యక్షా, శ్రీ కాళేశ్వరరావుగారు ఆంధ్ర దేశంలో అందరకూ చిరపరిచితులు. ఆంధ్రదేశంలోనేగాక భారతదేశంలోని అగ్రనాయకులలో ఒకరని అనిపించుకొన్నారు. ఈ సభలోనున్నటువంటి వారిలో చాలామంది పుట్టకపూర్వమే వారు పెద్ద రాజకీయ నాయకులుగా, కాంగ్రెసు నాయకులుగా వుండి దేశసేవ చేశారు. నిండు ఆయుష్యు కలిగి వుండి, ఎంతో గౌరవముతో వారు స్పీకరు పదవి నిర్వహించి ఆంధ్రదేశ ప్రజల అభిమానాన్ని చూరగొన్నారు. వారు 1881 వ సంవత్సరములో జన్మించి 1905 వ సంవత్సరములో కాంగ్రెసులో చేరి 55 సంవత్సరములు కాంగ్రెసు వాదిగా, మహాత్మా గాంధిగారి నాయకత్వాన ప్రారంభమైన అనేక ఉద్యమములలో పాల్గొని అనేక సార్లు జైలులో వుండి తమ పూర్తి కాలం దేశానికి సేవ చేసిన మహా నాయకులని చెప్పటం మన ఆంధ్రదేశానికే గర్వ కారణం. మనదేశంలో ప్రకాశంగారు, పట్టాభిగారు, నాగేశ్వరరావు పంతులుగారు, కొండా వెంకటప్పయ్యగారు,

కాళేశ్వరరావుగారు చరిత్ర పురుషులు. అటువంటి మొదటితరం వ్యక్తులు, ఎంతో దేశసేవ చేసి మన ప్రజలకు ధైర్యోత్సాహాలు కలుగ చేసిన వ్యక్తులు అస్తమించారనే చెప్పవచ్చును. అటువంటివారిని తరువాత తరంలో వున్న మనమందరం జ్ఞాపకం వుంచుకోవటం చాలా అవసరం. కాళేశ్వరరావుగారు ఈ శాసనసభకు గడచిన అయిదు సంవత్సరములు అధ్యక్షులుగా వుండి శాసన సభ్యులనందరినీ సరైన మార్గంలో, ఉచితమైన పద్ధతిలో నడిపారు. అటువంటి మహానాయకుని అధ్యక్షత క్రింద వుండే మహాభాగ్యం మనకు అబ్బింది. ఈ పర్యాయం పోటీ చేయకూడదని మొదట అనుకొన్నప్పటికీ చివరకు పోటీ చేయటానికి నిర్ణయించుకొని ఎన్నికలలో అహోరాత్రులు పనిచేసి చివరకు ఎన్నికల ఫలితం తెలియకముందే వారు చనిపోవటం చాల విచారకరము. వారు పెద్ద వయస్సులో వుండికూడా ఎన్నో కోర్కెలను సాధించారు. చివరకు వారు విశాలాంధ్రను కూడ సాధించి విశాలాంధ్ర ప్రథమ శాసనసభకు అధ్యక్షులుగా వుండి వారి కోర్కెను ఫలింప చేసుకొన్నారు. అలాంటి ధన్యజీవి, మహాపురుషుడు మన మధ్య లేక పోవటం, ఈ సమావేశంలో లేకపోవటం విచారకరం. వారి ఆత్మకు శాంతి కలుగుగాక అని ప్రార్థించటం కంటె మనం చేయగల్గింది ఏమీలేదు. రెండు మూడు నెలలకు పూర్వం వారు నన్ను ఢిల్లీలో కలుసుకొన్నప్పుడు నాతో మాట్లాడుతూ వారు తమ జీవితంలో గౌరవం పొందానని ప్రభుత్వం తనకు 'పద్మభూషణ్' బిరుదు ఇవ్వటం తనకు గర్వ కారణంగా వుందని, పలుమారులు చెప్పారు. వారు తమ కోర్కెలన్నిటిని తీర్చుకొని తమ పూర్తి జీవితం అనుభవించి చివరిదశలో మనలను వదలి వెళ్లిపోయారు. వారు ధన్యజీవి. వారి ఆశయాలలో, ఆదర్శాలలో మనమందరం నడవగల్గితే వారి ఆత్మ సంతోషిస్తుందని నేను భావిస్తున్నాను. వారి ఆత్మకు భగవంతుడు శాంతి కలుగ చేయుగాక అని ప్రార్థిస్తూ ఈ సంతాప తీర్మానమును నేను ప్రవేశ పెడుతున్నాను. దీనిని గౌరవసభ్యులందరు అంగీకరించ వలసిందిగా కోరుతున్నాను.

*శ్రీ పి. సుందరయ్య (గన్నవరం):—అధ్యక్షా, శ్రీ కాళేశ్వరరావుగారు మన శాసనసభకు అధ్యక్షులుగానే కాకుండా ముఖ్యమంత్రిగారు చెప్పినట్లు 55 సంవత్సరములకు పైగా ఆంధ్రప్రజా జీవితంలో ప్రధాన పాత్ర వహించి చిరస్మరణీయులయ్యారు. 1905, 1906 సంవత్సరములనుండి స్వతంత్ర ఉద్యమములోనూ, కాంగ్రెసు ఉద్యమములోనూ పాల్గొని ఆంధ్రదేశంలో జాతీయ వికాసానికి పునాదివేసిన మహాపురుషులలో ఒకరు అయ్యారు. వారు తమ 82 వ సంవత్సరములో దివంగతులయ్యారు. వారి జీవిత చరిత్ర మనందరకూ తెలిసినదే. అదెప్పుడూ మనకు జ్ఞాపకం వుండేదే. వారు జాతీయ ఉద్యమాన్ని, ప్రజాఉద్యమాన్ని ఏవిధంగా ముందుకు తీసుకురావటానికి కృషి చేశారో అదేవిధంగా విశాలాంధ్రకోసం కృషి చేసి దానిని సాధించి ఎంతో శ్రద్ధతో శాసనసభా వ్యవహారాలలో పాల్గొని ఎంతో ఆసక్తి చూపిన విషయం మనందరకూ గుర్తులో వుంటుంది. వారు వయోవృద్ధులయినప్పటికీ ఆ వయస్సులో కూడ ప్రజల కొరకు వివిధ దేశాలలోని జాతీయ ఉద్యమాల

గురించి, శాస్త్ర విజ్ఞానము గురించి ఎన్నో పుస్తకములను వ్రాశారు. వారు చనిపోయేముందు కూడ వారు వ్రాసిన పుస్తకములు వారి ఆదర్శములను తెలియచేస్తున్నాయి.

ఇక మూడవ విషయం—వారు 82 ఏళ్ల వృద్ధులు అయినప్పటికి కూడా శాసనసభా కార్యక్రమాన్ని నిర్వహించడంలో, ఒక అరగంటో, గంటో తప్ప, మిగిలిన 4, 5 గంటలుకూడా ఇక్కడే కూర్చొని సభా కార్యక్రమాలన్నింటినీ, చాలా శ్రద్ధగా చూస్తూ అనేక చర్చనీయాంశాలు, అనేక, వివాదాంశాలు వచ్చినప్పుడు, వాటిని లోతుగా పరిశీలించి నిర్ణయాలు ఇస్తూ వుండేవారు, అంత వయస్సు వచ్చినప్పటికి కూడా, తనయొక్క విద్యుక్త ధర్మాన్ని పట్టుదలతో, దీక్షతో నిర్వహిస్తూ, మనకందరికీ, ముఖ్యంగా యువకులకు, తమ విద్యుక్త ధర్మాన్ని ఏరీతిగా పట్టుదలతో, నిర్వహించవలసి యుంటుందో, అది వారు చూపించారు. అటువంటివారు ఈరోజు మన మధ్యన లేకపోయినారు. ఎన్నికలు జరుగుతున్నప్పుడు, వోట్లను లెక్కపెడుతున్నప్పుడు వారు దివంగతులైనారు. వారియొక్క ఉజ్వల జీవితము మన ఆంధ్ర ప్రజానీకానికంతా కూడా, ముఖ్యంగా ఆంధ్ర యువకులకంతా కూడా మార్గదర్శికంగా ఉండి, వారు ఇంకా నెరవేర్చలేనటువంటి అనేకమైనటువంటి వాటిని సాధించడానికి మనమంతా కృషిచేయాలని కోరుతూ, వారి కుటుంబానికి సానుభూతి తెలియజేస్తూ, ముఖ్యమంత్రిగారు ప్రతిపాదించిన తీర్మానాన్ని మాపార్టీ తరఫున మా ఫ్రంటు తరఫున బలపరస్తున్నాను.

*శ్రీ డి. సంజీవయ్యా (కోడుమూరు)*:—సభాధ్యక్షా, సభానాయకులు ప్రవేశ పెట్టినటువంటి తీర్మానాన్ని నేను బలపరుస్తున్నాను. పూజ్యులు, కీర్తిశేషులు, కాశేశ్వరరావుగారు దేశానికి సేవచేసినటువంటివారు. వారిని గురించి నేను మళ్లీ ఈనాడు పునశ్చరణ చేయవలసినటువంటి అగత్యంలేదు. వారు దేశ స్వాతంత్ర్యంకోసం అఖండమైన త్యాగాలు చేసినటువంటి అగ్రగణ్యులు, పెద్దలు. వారు కేవలం స్వరాజ్య సంప్రాప్తికోసమే కాకుండా, స్వరాష్ట్రం కోసం, ముఖ్యంగా విశాలాంధ్రకోసం, చాలా పట్టుదలతో కృషిచేసినటువంటివారు. వారు విశాలాంధ్ర ఉద్యమ నిర్మాత లేదా పితామహ అనేటటువంటి పేరు పొందినటువంటివారు. అంతేకాదు, ప్రథమ ఆంధ్రప్రదేశ్ శాసనసభ అధ్యక్షులుగా రావడం, వారి అధ్వర్యంక్రింద గడచిన 5, 6 సంవత్సరములుగా జరిగినటువంటి కార్యక్రమం కూడా గణనీయమైనటువంటిది. కేవలం రాజకీయంగానే కాకుండా, అనేక విధాలుగా కూడా వివిధ రంగాలలో కూడా వారు చేసినటువంటి కృషి ప్రశంసనీయము, గమనార్హము, అంతేకాకుండా అనుసరణీయము, సంఘ సంస్కర్తగా వారు చేసినటువంటి సేవ చిరస్మరణీయము. స్త్రీల హక్కులు, బహు భార్యా నిషేధ చట్టము, వరకట్న నిషేధ చట్టము మొదలైనటువంటివి ఎన్నో ఏర్పాటు చేయడానికి, వాటిని అమలులోకి తీసుకొని రావడానికి వారు చేసినటువంటి కృషి ఈనాటికి మరుపు రానటువంటిది,

అంతేకాదు, సాహిత్యములోను, గ్రంథరచనలోను వారు చూపినటువంటి ఆసక్తి అద్వితీయమైనటువంటిది. చివరిదశలో కూడా, వారు అనేక గ్రంథాలు పరిశోధించి, అనేక విషయాలు పరిశీలించి భావి సంతతికోసం గ్రంథాలు వ్రాయడంలోనే వారు కాలము గడిపినారు. అంతేకాదు, హరిజనోద్ధరణ విషయంలో కూడా వారు చేసినటువంటి సేవ నిజంగా మనమందరము ఇప్పుడే కాకుండా ముందు కాలములో కూడా చెప్పుకోవలసినటువంటి విషయము. అందుకనే భారతప్రభుత్వంవారు వారికి పద్మభూషణ అను బిరుదమును ఇచ్చి సన్మానించారు. ఆంధ్ర విశ్వవిద్యాలయంవారు కూడా doctorate ఇచ్చి వారిని సన్మానించారు. అటువంటి గొప్పవారు మన ఆంధ్ర దేశానికే కాకుండా, భారత దేశానికి లేకుండా పోవడం అంటే అది ఒక తీరని లోటు కలిగించిందనే నేను భావిస్తున్నాను. ఆలోటును భర్తీచేయడం సాధ్యం అయినటువంటిది కాదు. అయితే ఒకటిమాత్రం మనం మన విద్యుక్త ధర్మంగా చేయవలసి యుంటుందని నేను భావిస్తున్నాను. వారు ఏ కార్యక్రమాల కోసం అయితే పాటుపడినారో, ఎటువంటి అద్వితీయమైనటువంటి కృషి చేసినారో, అటువంటి కృషి చేయడానికి, వారి ధ్యేయాలు మన ధ్యేయాలుగా ఎంచుకొని వారి అడుగుజాడలలో మనము నడవడానికి ప్రయత్నిస్తే, నిజంగా వారికి ఆత్మశాంతి కలుగుతుందని నేను భావిస్తున్నాను. ఆరకంగా వారికి ఆత్మశాంతి కలగడానికి నేను ప్రయత్నిస్తాను, మిగతా మిత్రులు కూడా ప్రయత్నం చేయగలరని నమ్ముతున్నాను. వారికి ఆత్మశాంతి కలుగుగాక యని ప్రార్థిస్తూ, వారి కుటుంబమునకు సానుభూతి తెలిపేటటువంటి ఈతీర్మానంతో నేను సంపూర్ణంగా ఏకీభవిస్తున్నాను.

*శ్రీ జి. లచ్చన్న (సోంపేట):- అధ్యక్షా, సభానాయకులు ప్రవేశపెట్టిన ఈ తీర్మానంతో నేను పూర్తిగా ఏకీభవిస్తున్నాను. కాళేశ్వరరావుగారు మన ఆంధ్ర జాతీయ నాయకులలో అగ్రశ్రేణికి చెందినటువంటి మహానాయకులు. వారు దేశ స్వాతంత్ర్యము గురించి ఎంతటి ఆతురత, పట్టుదల చూపుతూ వచ్చారో, ఆంధ్ర ఉద్యమంలో కూడా అంతటి ప్రాధాన్యత చూపుతూ వచ్చారు. భారతదేశ స్వాతంత్ర్యంతోపాటు స్వరాష్ట్రం కావాలనీ ప్రత్యేకమైనటువంటి కృషి చేసినటువంటి ప్రముఖమైన పెద్దలలోనివారు ఒకరు అనే విషయము అందరికి తెలిసినటువంటిదే. ఆంధ్ర జాతీయ ఉద్యమాన్ని భారత జాతీయ ఉద్యమాన్ని సరిసమానమైనటువంటి దృక్పథంలో పెట్టుకొని, ఏ సమస్య వచ్చినా, ఇది ఆంధ్ర రాష్ట్రానికి వర్తిస్తుందా, ఇది ఆంధ్రుల అభివృద్ధి ఎంతవరకు దారితీస్తుంది అనే దృక్పథం పెట్టుకొని, ఒక ప్రక్క జాతీయ స్వాతంత్ర్యాన్ని మరొకప్రక్క ఆంధ్ర జాతి అభివృద్ధినికూడాదృష్టిలో పెట్టుకుంటూ వచ్చినటువంటి పెద్దలువారు. వారు మిగతా రంగాలలో చేసినటువంటి సేవ ఆంధ్రులందరికి తెలిసినదే. వారు వృద్ధులైనప్పటికినీ, యువకులను ప్రోత్సహిస్తూ, యువకుల ఆలోచనలలో ఆతురతా, పట్టుదల చూపిస్తూ ఉండేవారు. వారు వయస్సులో వృద్ధులైనా, ఆలోచనలో యువకులుగానే ఉంటూ, క్రమశిక్షణ, కార్యదక్షత ఇట్లాంటివాటిలో యువకులను

ప్రోత్సహిస్తూ ఉండేవారు. తనయొక్క జీవితకాలమంతయు దేశ సేవకు, ఆంధ్ర జాతియొక్క అభివృద్ధికి వినియోగించి, అంత్యకాలములోకూడా వాటినే స్మరించుకొంటూ తన జీవితమును ధన్యము చేసుకొన్నారు. వారు ఆంధ్ర దేశములలో ఉన్న అగ్రనాయకుల శ్రేణికి చెందినటువంటివారు. వారు ఈనాడు ఎన్నికలలో నిలబడి, విజయము సాధించి, తన విజయము తాను వినకుండానే పోయి, మన ఈ నూతన శాసనసభా సమావేశము జరుపు సందర్భములో ఒక తీరని వెలితి కలిగించినారు. దేశములో ఒక ప్రముఖమైనటువంటి దేశభక్తుని మనము కోల్పోయినాము. వారు గొప్ప విజ్ఞానవంతులేగాక, ఎన్నో సాంఘిక సంస్కరణలు, ఉద్యమాలలో ప్రత్యేకమైనటువంటి శ్రద్ధ, అభిలాష కలిగినటువంటి పెద్దలు, అటువంటివారిని మనము ఈనాడు కోల్పోయినాము, అది మనకు తీరని కొరత, వారి ఆత్మకు భగవంతుడు శాంతి ప్రసాదిస్తాడని సంపూర్ణంగా విశ్వసిస్తూ వారి కుటుంబానికి మా స్వతంత్రపార్టీ తరపున మా హృదయపూర్వకమైన సానుభూతిని అందజేస్తూ సభా నాయకుడు ప్రవేశపెట్టిన ఈ తీర్మానాన్ని బలపరుస్తూ సెలవుతీసుకుంటున్నాను.

*శ్రీ తెన్నేటి విశ్వనాథం (మాడుగుల)*:-అధ్యక్షా, సభ నాయకుడు ప్రవేశ పెట్టిన తీర్మానాన్ని నేను హృదయపూర్వకముగా బలపరుస్తున్నాను. శ్రీ కాళేశ్వరరావుగారిని గురించి నాకన్నా ముందు మాట్లాడినవారు అన్ని విషయములు చెప్పిఉన్నారు. అవన్నీకూడా నిజమైనటువంటివని మరొకమారు నేను బలపరచడంతప్ప ప్రత్యేకంగా చెప్పగలిగినదేమీలేదు. శ్రీ సంజీవరెడ్డిగారు చెప్పిన విధంగా కాళేశ్వరరావుగారు ధన్యజీవి. బాగా పండిన పండు రాలిన మోస్తరుగా 82 ఏళ్లు తన జీవితము యావత్తూ దేశ అభివృద్ధికై ఆయన ధారపోసి ప్రాణము వదలినటువంటి ధన్యజీవి. అటువంటి వారి విషయం ఈ కొత్త సభ ఏర్పాటై ప్రారంభములోనే వారిని తలచుకోవడం కూడా మనయొక్క అదృష్టం. చిన్నప్పుడు విద్యార్థి దశలో ఉన్నప్పుడు కాళేశ్వరరావుగారి ప్రతిభ అంతకూడా మామీద ఉంటూ ఉండేది. అటువంటి గొప్ప నాయకులు గురించి నేను చెప్ప గలిగిన భాగ్యము కలిగినదని సంతోషించుచూ నా శ్రద్ధాంజలిని అర్పిస్తూ సెలవు తీసుకొంటున్నాను.

منسٹر فار بلڈنگس کمیونیکیشنس (شری میر احمد علی خاں) :—
جناب صدر — انتخابات کی گرما گرمی میں ایک بہت بڑا صدمہ آندھرا پردیش کو ہوا ہے اور وہ ہمارے بزرگ شری کالیشور راؤ کے انتقال کا صدمہ تھا جو آندھرا پردیش کے پورے علاقے میں محسوس کیا گیا ۔ اون کی قابلیت اور اسپیکر کی حیثیت سے اون کی جو کارگزاری رہی وہ تمام ہندوستان اور پوری ریاستوں میں ایک نمایاں مقام رکھتی ہے ۔ اس لحاظ سے ہم نے ایک بہترین سیاستدان کو ہی نہیں بلکہ ایک بہترین خطیب مقننہ کو کھودیا ۔ اس کے ساتھ ہی وہ ایک پرانے قومی خدمت گذار اور مہا تما گاندھی کے پرانے رفیق تھے۔ وہ قومی

تحریکات اور آزادی کی تحریکات میں قربانیاں دینے والے قائد تھے اور جن پر سارے آندھرا پردیش کو فخر اور ناز تھا ۔ جب آزادی کے بعد ھندوستان میں ری آرگنائزیشن کا مسئلہ پیدا ھوا تو انہوں نے وشال آندھرا کے ایک بڑے ھیرو کی حیثیت سے اسکے قیام کے لئے زبردست کوشش کی اور اوسکی واجبیت کو ثابت کرنے کے لئے انھوں نے نہ صرف آندھرا پردیش میں ۔ تلنگانے میں بلکہ ھمارے اسٹیٹ کے سرحدی علاقوں میں بھی یہ اسپرٹ پیدا کردی کہ جتنے بھی تلگو علاقے ھیں وہ برسوں کے بعد ایک جگہ متحد ھو جائیں ۔ اور یہ اوسی کے ثمرات ھیں جو آج ھم دیکھ رہے ھیں ۔ اس کے ساتھ ساتھ جب وہ حیدرآباد میں اس سلسلہ میں کئی مرتبہ آئے تو انھوں نے لوگوں سے یہ بھی کہا کہ آندھرا پردیش ایک تلگو ریاست ھونے کے باوجود اردو کے تحفظ کے لئے وہ ضرور کوشش کرینگے۔ چنانچہ اس تعلق سے انھوں نے کمیشن کے سامنے ریپرزنٹ کیا اور بعد میں اپنی عملی زندگی میں بھی وشال آندھرا کے قیام کے بعد اس سلسلہ میں اپنی حدتک پوری کوشش کرتے رہے ۔ چنانچہ اونکی یادگار تلگو اینڈ اردو اکیڈیمی آف ھسٹری اینڈ سائنس ھے ۔ یہ ایک کنسٹرکٹیو ادارہ ھےجو انھوں نے قائم کیا ھے ۔

ان چند الفاظ کے ساتھ میں یہ عرض کرونگا کہ قائد ایوان نے جو تحریک تعزیت پیش کی ھے اوسکی تائید کرتا ھوں اور دعاء کرتا ھوں کہ اون کی آتما کو شانتی نصیب ھو اور اون کے خاندان کو صبر نصیب ھو ۔ اون کی خدمت میں مین بھی اظہار عقیدت پیش کرتا ھوں ۔

**Srimathi Roda Mistry*: (*Jubilee Hills*).—Mr. Speaker, Sir, it is with a heavy heart that I say these few words. We, the women members of the House knew unbound sympathy from Sri Kaleswara Rao. There was not a problem, big or small, that we did not rush to him with and he always dealt with them with the utmost sympathy. His vision, and thinking endeared him to all of us. I don't think more words could be found to show my feelings for his loss. It will always be felt in our hearts.

శ్రీ యమ్. ఆర్. అప్పారావు (ఎక్సైజ్, మద్యపాన నిషేధశాఖలమంత్రి):— అధ్యక్షా, సభానాయకులు ప్రవేశపెట్టిన తీర్మానాన్ని నేను పూర్తిగా బలపరుస్తున్నాను. కాళేశ్వరరావుగారు నాచిన్నతనం నుంచి తెలుసు. వారు విజయవాడ వాస్తవ్యులైనందున బాగా పరిచయం కలదు. వారితో సన్నిహిత సంబంధం—వారు మేముకలిసి ఆంధ్రమహాసభ తరఫున మెమోరాండం యిచ్చినప్పుడు కలిగింది. బెజవాడలో కాలేజి పెట్టినప్పుడు, ఇంకా అక్కడ అనేక విషయాలలో వారు మేము కలిసి పనిచేయడం జరిగింది. యువకులందరం వారి జీవితాన్ని ఆదర్శప్రాయంగా తీసుకొని వారి అడుగుజాడల్లో నడుస్తూ వచ్చాము. వారు రాజకీయంగా, సాంఘికంగా, సారస్వతంగా అన్నివిషయాలలో

ముందుకువచ్చి ముఖ్యంగా కృష్ణాజిల్లాలో యువకులందరికీ ఆదర్శప్రాయంగా ఉండేవారు. ఈమధ్య వారు ఉరుదూ అకాడమీ మొదలైనవి స్థాపించి నన్ను కూడ మెంబరుగా ఉండమన్నారు. నేను ఇంగ్లీషులో వ్రాసిన "Socialist Economics" అనే పుస్తకం చూసి తెలుగులో వ్రాయమని కోరారు. ఆవిధంగా వారు నాయందు అభిమానం కలిగి యువకులందరికీ మార్గదర్శకులుగా ఉండేవారు. అటువంటివారు పోవటం, అందులో ఎలక్షన్సు అయిన మరునాడే చనిపోవటం ముఖ్యంగా కృష్ణాజిల్లాకు లోటుకలిగిందని విచారపడుతున్నాను. వారి ఆత్మకు భగవంతుడు శాంతిని చేకూర్చుగాకయని ప్రార్థిస్తున్నాను.

*శ్రీ వి. శ్రీరామమూర్తి (విజయనగరం) :—అధ్యక్షా, పూజ్యులు, పెద్దలు, గురుతుల్యులు, కురువృద్ధులు అయిన కాళేశ్వరరావుగారి ఆకస్మిక మరణానికి ఆంధ్రావని కన్నీరు కార్చింది. ఆంధ్రదేశం శోకించింది. ఆంధ్ర ఆకాశం నుంచి ఒక ఉజ్వలతార రాలిపోయింది. రాజకీయ నాయకుడుగా, సంఘ సంస్కర్తగా, గ్రంథకర్తగా, ఆంధ్రదేశ చరిత్రలో వారు అద్వితీయస్థానం తీసుకొన్నారు. కాళేశ్వరరావుగారు కేవలం వ్యక్తిమాత్రమే కాదు. వారొక సంస్థ. వారు నడిపించని ఉద్యమంలేదు, నిర్వహించని కార్యక్రమంలేదు, ప్రవేశించని కార్యరంగం లేదు. అటు విద్యాఉద్యమం నుంచి యిటు జాతీయ ఉద్యమంవరకు, అదేరకంగా సంఘసంస్కరణ ఉద్యమంనుంచి సాహిత్య ఉద్యమం వరకు వైజ్ఞానిక ఉద్యమంనుంచి ఆంధ్రోద్యమంవరకు ప్రతిఉద్యమంలోను పాల్గొని పనిచేశారు. వారిది చాల సున్నితమైన మనస్సు, పదునైన నాలిక, తీక్షణమైన మేధస్సు. వారు ఈ సభాపతిగా ఉన్నకాలములో యిక్కడ కార్యక్రమములు చాల సమర్థవంతంగా, కడు చాకచక్యంతో నిర్వహించారు. సభాపతిగా వారికి వారేసాటి. వారు చూపిన ప్రతిభాసామర్థ్యం అద్వితీయమైనది, అసమానమైనది, నిరుపమానమైనది. వారు హౌసులో కూర్చున్నప్పుడు ఏకార్యక్రమాన్నైనా చాల సుళువుగా, సూక్ష్మంగా, అతి చిక్కు సమస్యలను కూడ తేలికగా విడదీస్తూ వచ్చేవారు. హాయిగా, కమ్మగా నవ్వుతూ నవ్విస్తూ కార్యక్రమాలను నిర్వహిస్తూ వచ్చారు. ఏదైనా సందర్భంలో వ్యవహారం బిగిసిపోతే, నిర్ణయం తీసుకుంటే మార్చటం కష్టమని ఉక్కుతునకలా నిలబడుతుండేవారు, మనకన్న హెచ్చుగా వారు పరి పరి విధాల ఆలోచించేవారు. వారిది ఒకటే దృష్టి—అందరికీ న్యాయం చేకూర్చాలి, అవకాశం కల్పించాలి—అనేది. ఉన్నతమైన పార్లమెంటరీ, ప్రజాస్వామ్య సంప్రదాయాలను నెలకొల్పాలనే ఆశయంతో, నిబ్బరమైన హృదయంతో, విశాలమనస్తత్వంతో వారు సర్వవిధాలా కృషిచేశారు. వారి ఆత్మకు అన్నివిధాల శాంతి కలుగుగాకయని నేనుకూడ భగవంతుని ప్రార్థిస్తూ సభానాయకులు ప్రవేశపెట్టిన తీర్మానాన్ని బలపరుస్తున్నాను.

*శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య (సత్తెనపల్లి):—అధ్యక్షా, సభా నాయకులు ప్రవేశపెట్టిన తీర్మానాన్ని చాల ఖేదముతో బలపరచవలసివస్తోంది. ఎందువలనంటే ప్రధానంగా ఆంధ్రుల చరిత్రయె తన జీవితంగా, కలిగియున్న

కాళేశ్వరరావు పంతులుగారి జీవితం హైదరాబాదులో ఆంధ్ర విజ్ఞాన సర్వస్వంతో ప్రారంభమై, విశాలాంధ్ర నిర్మాణంతో ఆయన అధ్యక్షతన ఆంధ్రప్రదేశ్ శాసన సభ ప్రాతిపదికగా నడవటం — ఆయన జీవిత ప్రయాణంయొక్క చరమదశ అయింది. అట్లాంటివారు చాల అరుదుగా దొరుకుతారు. సోషలిస్టు మనో భావాలతో 1930 సం॥లో హెచ్. డి. కోల్ వ్రాసిన పుస్తకాలు తెప్పించి వరుసగా ఆంధ్ర యువకులకు పాఠముగా చెప్పారు. శాసనసభా జీవితంలో నిరంతరంగా ఉన్న సమస్యలు క్రోడీకరించి అందరికీ అందజేయటానికి ప్రయత్నించారు. పుస్తకాలు వ్రాయటంలో జీవితంలో చివరి నిమిషం వరకు కృషి చేశారు. ఇంకా అచ్చుకాకుండ వారివి చాలా పుస్తకాలు మిగిలిపోయి యున్నవి. ఆయన "ఆత్మకథ"గా వ్రాసిన 'నవ్యాంధ్రము' అనే పుస్తకం యింకా కొంత అచ్చు కావలసియున్నది. అంతేకాదు, వివిధ దేశాల రాజకీయ ఉద్యమాల గురించి— టర్కీ, ఈజిప్ట్, ఫ్రాన్స్, అమెరికా, చైనా, — మొదలైన దేశాల చరిత్రలు తెలుగులో వ్రాశారు.

ముఖ్యంగా వారు ఈ శాసన సభకు అధ్యక్షులుగా ఉన్నప్పుడు ఉన్నతమైనటువంటి సాంప్రదాయాలు సృష్టించటానికి అపారమైన కృషిచేశారు. నా అనుభవంలో నలుగు రయిదుగురు శాసనసభా అధ్యక్షులు తెలుసు, కాశేశ్వర రావుగారు చాల ఉన్నతమైన సాంప్రదాయాలను ప్రవేశ పెట్టినారు. వాటిని యింకా మనం ఉన్నతమైన స్థాయికి తీసుకు పోవలసియున్నది. వారి జీవితాశయం ఆంధ్రోద్యమం, ఆంధ్రభాషలో ప్రభుత్వ పరిపాలన, ఆంధ్రదేశం సర్వతోముఖంగా అభివృద్ధి చెందటం. అందువల్ల శాసనసభలో తెలుగులో కార్యక్రమం జరగాలని కృషి చేశారు. తెలుగు అధికార భాష కావాలనే ఆయన ఆశయం పూర్తి కాకుండానే వెళ్లిపోయారు. అది మనమందరం పూర్తిచేయవలసిన అవసరం ఉన్నది.

ఆయనకు 82 సం॥లు వయస్సు వచ్చినప్పటికీ జీవిత పర్యంతం విద్యార్థిగానే యుండి రాత్రిం బవళ్లు పుస్తకాలు చదివి, చరిత్రలు పరిశోధన చేసి వ్రాస్తుండేవారు. అది మనం ప్రత్యేకంగా నేర్చుకోవాలి. జీవితంలో మచ్చ లేని మనిషి. త్యాగము, సేవ, ఎంతవరకు చేయగలమా అని నిరంతరం కృషి చేస్తూ ఆ విధంగా వారు రాలిపోయారు. మనమందరం అటువంటివారి ఉన్నతాశయాలకు నిలబడి కృషిచేయాలి. వారికి నాహృదయపూర్వక శ్రద్ధాంజలిని ఘటిస్తూ, ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన తీర్మానంతో ఏకీభవిస్తున్నాను.

*శ్రీ ఇ. అయ్యపురెడ్డి (మిడుతూర్):— అధ్యక్షా, గాంధీయుగధర్మాన్ని అనుసరించి జన్మించిన మహోన్నత వ్యక్తులలో కాశేశ్వరరావుగారు ఒకరు. మా అదృష్టపుణ్యమున గాంధీయుగములో పుట్టి, మహోన్నత పురుషులైన ప్రకాశంపంతులుగారు, కళా వెంకట్రావుగారు, కాశేశ్వరరావుగారు మొదలగు వారితో పూర్వదశలో అయినా, మాకు పరిచయ భాగ్యము కలిగింది. ఇక

గాంధీయుగము అంతరిస్తుందేమోనని మేము భయపడటానికి కారణము ఇటువంటి మహత్తరమైన పురుషులు ఒక్కరొక్కరే అంతరించటమె. అలాంటి మహోన్నతపురుషులు తిరిగి ఉద్భవిస్తారో లేదో ననే సందేహము కూడ కలుగుతున్నది.

కాళేశ్వరరావుగారిని గురించి మిత్రులు చాలా మంది చెప్పారు. శాసనసభాపతిగా వారు రాణించినట్లు వేరే వారు ఎవరూ రాణించటానికి వీలుండదు. వారు తమ వ్యక్తిత్వముయొక్క మహోన్నతి చేత యీ శాసనసభలోని సభ్యులను శాసించాడుగాని, కేవలం రూల్సును బట్టి శాసనసభ కార్యక్రమాలను జరపాలనే పద్ధతిలో మాత్రం వ్యవహారాలు జరపలేదు. అంతే వారు రూల్సుకు వ్యతిరేకమని కాదు. తమ వ్యక్తిత్వములోని మహోన్నతిచేత వారు ఏ తీర్పు ఇచ్చినప్పటికీ, దానికి విరుద్ధంగా చెప్పేవారు ఎవరూ లేరు. ప్రతిపక్షనాయకులు శ్రీ సుందరయ్యగారు ఎటువంటి క్లిష్ట సమస్యలను తెచ్చి వారి ముందు పెట్టి, తీవ్రంగా వాదించినప్పటికీ, కాళేశ్వరరావుగారు తనకు తోచిన తీర్పు ఇచ్చి చిరునవ్వు నవ్వేటప్పటికీ, శ్రీ సుందరయ్యగారు మంత్రముగ్ధ భుజంగమువలె కూర్చొనేవారు. అలాంటి "యునీక్ ఆనర్" వారిది. ఇక ఏ స్పీకర్‌కు అలా జరగబోదు; జరుపుకోలేరు కూడ. ఏ సమయంలో కూడా—వారి మేధస్సు చురుకుగా పనిచేయకుండా ఉండేది కాదు. వారి మేధస్సు చాలా తీవ్రంగా పని చేసేది; చాలా చురుకుగా, ఉత్సాహంగా పని చేసేది; చాలా మందిని ఆశ్చర్య పరిచేది. ఈమారు కూడ వారు శాసనసభాధ్యక్షులై, తమ వ్యక్తిత్వము యొక్క మహోన్నతిచేత యీ శాసనసభను దిగ్విజయముగా సాగించగలడు అని అనుకొన్నాము. వారు ఢిల్లీలో కూడ స్టేట్‌మెంట్ ఇచ్చారు. కాని, దురదృష్టవశాత్తు, ఎన్నికలు పూర్తికాకముందే, వారు అకస్మికంగా పరమపదించటం చాలా విచారకరము. వారు ఇటీవల వ్రాసిన "నవ్యాంధ్ర - నా జీవితం" గ్రంథం చిరస్థాయిగా నిలవగలదు. శాసనసభ్యులందరూ, చాలాసార్లు చదివి, మననం చేయతగినటువంటి ఉత్తమ గ్రంథం అది. అలాంటి మహోన్నత వ్యక్తి అయిన శ్రీ కాళేశ్వరరావుగారిని కోల్పోయిన ఆంధ్రదేశం కళావిహీనం అయినది. వారి కుటుంబానికి నా సానుభూతి తెలియజేస్తూ, ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన తీర్మానానికి నాయొక్క ఆమోదాన్ని తెలియజేస్తున్నాను.

**Sri T. V. Raghavulu* (*Gopalapuram*):—Mr. Speaker, Sir, I rise to associate myself with the sentiments expressed by the mover of the resolution. Indeed Mr. Kaleswavara Rao Pantulu is a multi-genius, a versatile genius in ever so many branches of knowledge. He was more an institution than an individual. He was considered to be one of the few big guns in our freedom struggle. Not only that; simultaneously with his feelings of patriotism, he endeared himself to one and all and he was the champion of the weaker sections in the society. But for his kind patronage and financial help, Mr. Kurmayya, the eldest of our leaders would not have been what he is and as a Harijan, I feel it my duty to acknowledge that he has placed us under a heavy debt of

gratitude to him. We used to refer to him as the good Samaritan of Vijayawada. To talk to him is both an education and pleasure. To know him is a privilege. I had the good fortune of coming in contact with him personally, when he was Speaker. Once or twice I met him in his office room, not in connection with the work as legislator, but as a humble student of law I wanted to take his help and assistance. You know in those days the controversial case regarding the reservation of seats for Harijans and Giri's appeal in the Supreme Court and all that was there and I wanted to take his help and study the case and really he was a genius. I thought he had no touch with law, but he had given so many cases, he had cited so many cases and when I referred to those cases, I could understood that he was more than genius even in the matter of law. He was a zealous fighter for the rights of women: you know he was primarily responsible for the legislation on anti-bigamous marriages: he was also responsible for the legislative measure on prohibition of Dowry and all that. So he endeared himself to one and all and he had dedicated his life in the cause of the country. May his soul rest in peace. With this I take my seat.

* శ్రీ వి. గున్నయ్య (కొత్తూరు) :— అధ్యక్షా, పూజ్యులు కీర్తిశేషులు అయిన కాళేశ్వరరావుగారు మనందరి ఎడల చూపిన ఆదరాభిమానములు మరువ రానివి. వారి గుణగణాలను గురించి మిత్రులు చాలా మంది సెలవిచ్చారు. వారు 1955లో జరిగిన ఎన్నికలలో శాసనసభ్యులుగా ఎన్నుకోబడినారు. అప్పుడు కర్నూలులో మేమంతా ఒకే కుటీరంలో ఉండేవారము. "విశాలాంధ్రకొరకు గట్టిగా కృషిచేస్తున్నాను, హైదరాబాదులోను, ఆంధ్రదేశంలో అనేక పట్టణాల లోను మహాసభలు ఏర్పాటు చేశాను. విశాలాంధ్ర తప్పకుండా వస్తుంది. హైదరాబాదులో త్వరలోనే మన శాసనసభ జరుగుతుంది'' అని వారు చెప్పినారు. వారి ఆదేశం ప్రకారం, జవహర్లాల్ నెహ్రూగారు మనకు గొప్ప రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ ఇచ్చారు. ఆంధ్రప్రదేశ్ ఏర్పడిన వెంటనే మన సభా నాయకులైనటువంటి శ్రీ సంజీవరెడ్డిగారు కాళేశ్వరరావుగారిని శాసనసభా కార్యక్రమాల నిర్వహణకై శాసనసభాధ్యక్షుపదవి అలంకరించమని కోరటము, వారు సభాపతిగా ఏకగ్రీవంగా ఎన్నుకోబడటం జరిగింది. వారు ఐదు సంవత్స రాలు సభాపతిగా ఉండి మన సభా కార్యక్రమాలు ఎంతో విజయవంతంగా నిర్వహించినారు. అపోజిషన్ పార్టీవారు అనేక సమస్యలు వారి ముందుపెట్టి, వారిని ఇబ్బంది పెట్టినప్పటికీ, వారు ఎంతో చాకచక్యముగా తీర్పులు ఇచ్చి, గౌరవ సభ్యులందరినీ సంతోషపెట్టేవారు.

నాలాంటి పల్లెటూరి చదువులేనివానికి శాసనసభా కార్యక్రమములను చక్కగా వివరించి, నిర్వర్తించవలసిన విధులను నేర్పిన మహనీయుడాయన. ఈ రోజున ఆయన మనమధ్యలేరు. అందుకు నా విచారమును తెలియజేయు చున్నాను. ఈ సందర్భములో సభానాయకులు ప్రవేశపెట్టిన తీర్మానమును నేను హృదయపూర్వకముగా బలపరుచుచున్నాను. అయితే యీ సమయములో

నేను సభానాయకులకు ఒక సూచన చేయదలచుకున్నాను. భాషా రాష్ట్రోద్యమములో శ్రీ కాళేశ్వరరావుగారి పాత్రగూర్చి నేను ప్రత్యేకముగా మనవిచేయవలసిన అవసరము యిప్పుడులేదు. అది అందరికీ తెలిసిన విషయమే. ఆంధ్రదేశమునందంతటా, ముఖ్యముగా రాజధాని అయిన హైదరాబాదు నగరములో ఆయనను ప్రజలందరూ ప్రతిరోజు తలచుకునేటట్లుగా ఏదైనఒక ఏర్పాటు చేయవలసిన అవసరము ఎంతయినా వున్నది. అందుకు సభానాయకులు ప్రత్యేకముగా ఒక సంఘమును వేసి ఆలోచించినచో బాగుంటుందని నేను భావిస్తున్నాను. నా యీ సూచనను తప్పక సభానాయకులు ఆలోచించెదరని ఆశిస్తూ, శ్రీ కాళేశ్వరరావుపంతులుగారి ఆత్మకు శాంతి కలుగుగాక యని ప్రార్థిస్తూ యింతటితో తమవద్ద సెలవు తీసుకుంటున్నాను.

*Mr. Temporary Speaker*: I associate myself with the sentiments expressed by the Leaders as well as the Members of the Assembly. We lost a very great leader and no doubt, his services cannot but be remembered because he sacrificed so much for the country in various directions. One outstanding thing I know is that he fought for Visalandhra and I know he was also in Madras in connection with that. Apart from these things, few members knew the association I had with him or rather we worked together in 1926 when the Andhra University Bill was on the anvil and my association with him was from 1926 and we worked together in the Legislative Assembly. I need not elaborate much because already Members have expressed their feelings. The only thing we have to do is that we should commemorate his memory in a very fitting manner as considered by the Leader of the House and other Members of this House. We mortals will have to leave some time or other. What remains is just what we have done, but nothing else. Gentlemen, with these few words I fully support the Resolution moved by the Hon'ble Leader of the House.

Now by way of passing the Resolution, I request the Hon'ble Members to stand for two minutes.

The question is:

"That this House places on record its deep sense of sorrow at the demise of Sri A. Kaleswara Rao former Speaker, Andhra Pradesh Legislative Assembly and conveys its deep sense of sympathy to the members of the bereaved family."

The Resolution was carried *nem con.* all the Members of the Assembly standing.

*Mr. Temporary Speaker*:—I adjourn the House to meet at 8-30 A.M. tomorrow 4-45 P.M. the 20th March, 1962.

The House then adjourned.